ఆంధ్రపత్రిక

317378

The Andhra Patrika, Madras. | Regd. No. M. 1118 | Vol. 36 No. 14 FRIDAY 15th APRIL 1949 | వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

కాశ్మీర్ సమస్య: ఉభయపక్ష సేనానులసభకు పాకిస్థాన్ గైర్ హాజర్

భారత సేన ఖాళీ చేసిన ప్రాంతాల అక్రమాక్రమణ

ఆజాద్ కాశ్మీర్ భవిష్యత్తుపై కరాచీ అధికారవర్గాల ఊహాగానం

జమ్మూ, ఏప్రిల్ 13: చాంబ్‌కు కొన్నిమైళ్లు దక్షిణంగా ఉన్న రంగంలో ఉభయపక్షాల సేనానులకు కలిపి ఐక్యరాజ్య సమితి మధ్యవర్తులు నేడు ఏర్పరచిన సమావేశం, పాకిస్థాన్ సేనాని అనుకున్న సమయానికి హాజరు కానందున జరగకుండా పోయినది.

ఈ మధ్య పాకిస్థానునుంచి కొందరు వచ్చి జమ్మూ రాష్ట్రీ వాస్తవ్యులను 7 గురిని ఎత్తుకుని పోయినసంసర్భమును చర్చించుటకై ఈ సమావేశం ఏర్పరచబడినది. భారత ప్రాంతీయసేనాని బ్రిగేడీర్ బహల్, సమితి మధ్యవర్తులు అంతా వచ్చారు కాని పాకిస్థాన్ అధికారులు మాత్రం మొహం తప్పించారు. ఈ విధంగా పాకిస్థాన్ అధికారులు చేయటం ఇది మొదటిసారి కాదనీ, ఇంతకుముందు ఇదే రంగంలో సమితి పరిశీలకులు రెండు సమావేశా లేర్పరచగా, ఆ రెంటింటికీ ఇదేగతి పట్టిందనీ తెలుస్తున్నది.

పాకిస్థాన్ సేనల అక్రమ చర్యలు

యుద్ధవిరమణ తరువాత నడచిన శీతకాలపు మూడు నెలల వ్యవధిలో పాకిస్థాన్ సేనలు అనేకచోట్ల క్రమ విరుద్ధంగా ముందుకు నడిచి అనేక కొత్త స్థావరాలను వశపరచుకొన్నవి. వారీవిధంగా ఊరీ ప్రాంతంలో ముందుకు చొచ్చుకునివచ్చి కృష్ణగంగనది వొడ్డువరకూ వచ్చి ఉన్నారు. యుద్ధవిరమణ తరువాత భారత సేనలు ఖాళీచేసిన అనేక స్థావరాలు ఇప్పుడు పాకిస్థాన్ చేతిలో ఉన్నవని అధికారవర్గాల తెలుస్తున్నది. ఈ విషయమై

[2 వ పేజీ చూడుడు]

సమితి ఉద్యోగిపై పఠాన్ల దౌర్జన్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: టిత్వాల్ రంగంలో పాకిస్థాన్ సేనలు ఒక గ్రామాన్ని ఆక్రమించారని భారత ప్రభుత్వం ఫిర్యాదుచేయగా మేజర్ సెవింగ్స్ అనే సమితి ఉద్యోగి ఆ గ్రామానికివెళ్ళి ఆ పఠానుల పుట్టుపూర్వోత్తరాలను ప్రశ్నించటం జరిగినది. అప్పుడు ఆ పఠానులు మేజర్ సెవింగ్స్‌ను పాకిస్థాన్ అధికారుల సమక్షంలోనే పట్టుకుని తన్నారనీ ఈ విషయం ఉన్నతాధికారుల పరిశీలనకు వెళ్ళినదనీ తెలుస్తున్నది.

ఇదేవిధంగా పాకిస్థాన్ సేనలు చేసిన అనేక నియమోల్లంఘనాలను గురించి సమితిపరిశీలకులు విచారిస్తున్నారు.

బర్మా, భారత ప్రధానుల ఇష్టాగోష్ఠి.

'చెన్నపట్నం సంగతిమళ్లీఎత్తడానికివీల్లేదు'

చెన్నపట్నం, ఏప్రెల్ 14: రాష్ట్రీ శాసన సభలలో ఉన్న రాజ్యాంగ పరిషత్తు సభ్యులు రాజ్యాంగ పరిషత్ సభ్యత్వాన్ని త్వరలో వదులుకోవలసి ఉంటుందనీ, తెలియుచున్నది.

కామరాజ నాడారుగారి అభిప్రాయం

చెన్నపురి, ఏప్రిల్ 14: "ఆంధ్రరాష్ట్రం తక్షణమే కావలసి ఉంటే చెన్నపట్నంపై ఆంధ్రులు ఎట్లాంటి ఆశా పెట్టుకోరాదు. చెన్నపట్నంమీద హక్కులన్నీ వదులుకుంటేనే వెంటనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ఆలోచించ బడుతుందని అగ్రనాయక నివేదిక అక్షరాలా స్పష్టంగా చెప్పనే చెప్పింది. తర్వాత న్యాయిదేళ్లకు ఎప్పుడో మళ్లీ ఈ సంగతి చూసుకోవచ్చుననే భ్రమకు ఆస్కారంలేదు. అగ్రనాయక నివేదిక మూలంలేని వ్యాఖ్యానాలు చెప్పినా అవి ఎవ్వరూ ఆక్ష్యం చెయ్యరు, చెల్లనేరవు" అని తమిళరాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజనాడారుగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పిరి.

హైద్రాబాద్ నగరం చక్కని రాజధానీ నగరం కావచ్చుననీ ఆంధ్రులు దానిపై దృష్టి మార్చుకోవడం ఉత్తమమనీ నాడారుగారు అన్నారు. చెన్నపట్నంలో ఉండే కోట, హైకోర్టు మున్నగు ఆస్తుల మాటేమిటని ఒకరు సూచించగా హైద్రాబాదులో యింతకన్న మంచివి ఉన్నవని నాడారుగారనిరి.

ప్రచారశాఖామంత్రి భక్తవత్సలంగారు మాట్లాడుతూ "ఒరిస్సాలో ఆంధ్ర ప్రాంతాలు ఒకసారి కలసిపోయాక, తర్వాత వాటిసంగతిచూసుకుందామని ఆంధ్రులు ఊరుకోలేమా? తర్వాత వాటినిఆంధ్రరాష్ట్రంలోకలపాలనిఆందోళన చెయ్యవంలేదా? చెన్నపట్నం సంగతీ అంతే" అన్నారు. కొన్నాళ్లుపోయాక ఒక మద్రాసువిమిశ్రమధురగూడా మాదేఅని అనవచ్చు అందువల్ల కార్యం నడవదు అని నాడారుగారు చెప్పిరి. "ఆంధ్రులంటే తమిళులకు ఎంతో గౌరవం. చెన్నపట్నం ఆంధ్ర ప్రాంతంలోనుంచి విడిపోయినా అక్కడ ఉండే ఆంధ్రులంతా అక్కడే ఉంటారు. ఇప్పుడు ప్రకాశంగారు ఎన్నాళ్లుగానో చెన్నపట్నంవాసి అయిపోయారు. విడిపోయినా వారిక్కడే యథా ప్రకారంగా ఉంటారు. తమిళదేశంలో ఉంటూండిన ఆంధ్రులు ఓమందూరు రామస్వామిరెడ్డి, పూసపాటి కుమారస్వామి రాజా గారలు ప్రధానులు కాలేదా? పదిజిల్లాలలోనూ ఆరుజిల్లాలలో జిల్లాబోర్డు అధ్యక్షులు మునగాల పట్టాభిరామయ్య, సీతారామరెడ్డి మున్నగువారు అధ్యక్షులుగా పరిపాలించలేదా?

చెన్నపట్నం విడిపోయాక ఆంధ్రులు అంతగా రావటం మానివేస్తారు అని ఒకరు సూచించగా 'ఎందుకు మానివేయ్యాలి.' తప్పక రావచ్చు అని నాడారుగారు అన్నారు. "పరిపాలకులుగా" అని వారు సూచించగా నాడారుగారు తమిళనాడులో పెద్ద పదవులు నిర్వహించిన ఆంధ్రుల పేరు చెప్పుచూ పరిపాలకులుగా గూడా ఉండటానికి ఆక్షేపణలేదు అన్నారు.

'రష్యాను ఏకాకిగా చేయడానికి బ్రిటన్ అమెరికాల యత్నం'

అట్లాంటిక్ ఒడంబడికపై ఐక్యరాజ్యసమితిలో సోవియెట్ ప్రతినిధి విమర్శ

ఫ్లషింగ్ మెడోస్, ఏప్రిల్ 13: రష్యా ప్రధాన ప్రతినిధి ఆంద్రేయి గ్రోమికో నేడు ఐక్యరాజ్య సమితి సర్వసభ్యసమావేశములో ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికను తీవ్రముగా ఖండించెను.

"సోవియటుకు ప్రతికూలమైన ప్రాత విదేశాంగ విధానమునకు, సోవియటు యూనియనును ఒంటరిదానినిగా చేయు విదేశాంగ విధానమునకు అమెరికా, బ్రిటన్ల పాలకవర్గములవారు మరలిరనుటకు ఈ ఒడంబడిక నిదర్శనము. ఇతర దేశములపైనను, ఇతర జాతులపైనను అమెరికా బ్రిటన్ల ఆధిపత్యము నెలకొల్పు సాధనముగా ఉత్తర అట్లాంటిక్ దేశముల కూటమి స్థాపింపబడుచున్నది. టెహరన్, యాల్టా, పోట్సుడాంలలో అవలంబింపబడిన పద్ధతిని బ్రిటన్ అమెరికాలు విడనాడినవని యీ ఒడంబడిక ఋజువుచేయుచున్నది" అని ఆంద్రెయిగ్రోమికో చెప్పెను.

వీటో సమస్య

వీటో సమస్యపై జరుగుచున్న పోరాటము అంతర్జాతీయసమస్యలలో రెండు ధోరణులమధ్య రెండు పోకడల మధ్య జరుగుచున్న పోరాటమైయున్నది. అనగా ఒకవంక ఇతరులను అనుకూలించు రష్యాను ఒంటరిదానిగాచేయ, నూతన యుద్ధమునకు దారితీయు ధోరణికిని మరియొకవంక ఐక్యరాజ్యసమితి ప్రధాన సిద్ధాంతములను నిల్వబెట్టు, దురాక్రమణ సంకల్పములను వమ్ముచేయు యుదగొండెల నిజస్వరూపమునావిష్కరించు ధోరణుల మధ్య జరుగుపోరాటమైయున్నది, అని రష్యా ఉపవిదేశాంగమంత్రి ఆంద్రేయి గ్రామికో నుడివెను.

అణుశక్తి విషయమై రష్యాప్రతినిధి ప్రస్తావించుచూ బరూచ్ పథకమును (అంతర్జాతీయ కంట్రోలుకై) సోవియటు యూనియను అంగీకరించజాలదనిరి. ఈ బరూచ్ పథకము ఆయా దేశముల సర్వస్వతంత్రాధికారమునకు, ఐక్యరాజ్యసమితి ఆశయములకు భిన్నమనిరి.

పాలస్తీనా విషయమై ప్రస్తావించుచు, అచ్చటి పరిస్థితులకు అమెరికా, బ్రిటన్లు

2 వ పేజి చూడుడు

నవరణ చేసిన తపాలా రేట్లు

(1949 ఏప్రిల్ 1 నుండి)

(a) ఇండియా, పాకిస్థాన్, సిలోనులలో బట్వాడా కావలసిన సాధారణ కరెస్పాండెన్సుకు పోస్టేజి.

ఉత్తరములు	... మొదటి తులం	... 2 అణాలు.
	ప్రతి అదనపు తులం లేదా అందులో భాగమునకు	... 1 అణా.
పోస్టు కార్డులు	... సింగిల్	... 9 పైసలు.
	... రిప్లయి	... 1½ అణాలు.
ఇతర ఆర్టికిల్సు	1-4-49 తేదీకి పూర్వం ఉన్న రేట్లే.	

(b) ఎయిర్ మెయిల్ ఆర్టికిల్సుకు పేరా (a) లో తెలిపిన చార్జిలకు అదనముగా చెల్లింపవలసిన ఎయిర్ సర్ చార్జిలు.

	ఇండియాలో బట్వాడాకు	పాకిస్థాన్‌లో బట్వాడాకు	సిలోన్‌లో బట్వాడాకు
ఉత్తరములు.	లేదు.	ప్రతి తులం లేదా అందులో భాగమునకు 1½ అణాలు.	ప్రతి తులం లేదా అందులో భాగమునకు 1 అణా.
పోస్టు కార్డులు.	లేదు.	ఒక్కొక్క దానికి 9 పైసలు.	ఒక్కొక్క దానికి 6 పైసలు.
ప్యాకెట్లుగాని న్యూస్ పేపర్లు గాని	ఒక్కొక తులం లేదా అందులో భాగమునకు 1 అణా.	ఒక్కొక తులం లేదా అందులో భాగమునకు 1½ అణాలు.	ఒక్కొక తులం లేదా అందులో భాగమునకు 1 అణా.
మనియార్డర్లు	ఒక్కొక్క ఆర్డరుకు 1 అణా.	ఒక్కొక్క ఆర్డరుకు 1½ అణాలు.	ఒక్కొక్క ఆర్డరుకు 1½ అణాలు.

ఇండియాలో ఎయిర్ పార్సెల్సుకు సర్ చార్జి.

మొదటి 40 తులములకు	...	సాధారణ పోస్టేజికి అదనముగా రు. 1/-
ప్రతి అదనపు 20 తులములకు	...	సాధారణ పోస్టేజికి అదనముగా 8 అణాలు.

ఇండియాలో ఉత్తరములకు పోస్టుకార్డులకు నిలుపుదల ఎయిర్ మెయిల్ లేబిల్సు అవసరం లేదు. ఇతర యింలాండ్, విదేశపు ఎయిర్ మెయిల్ ఆర్టికిల్సుకు అన్నిటికి లేబిల్సు అంటించవలెను.

ఇండియా పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్సు డిపార్టుమెంటువారిచే ప్రకటింపబడినది.

'అదనురానిదే మలయాను వదిలే ఉద్దేశ్యంలేదు'

కామన్సులో ప్రశ్నకు ప్రధాని అట్లీ సమాధానం

లండన్, ఏప్రిల్ 13: తగిన సమయం రానిదే బ్రిటన్ మలయాను వదిలిపెట్టి ఇవతలకు రాదు." అని బ్రిటిష్ ప్రధాని అట్లీ నేడు పార్లమెంటులో ప్రకటించెను.

బ్రిటిష్ ప్రభుత్వం మలయాలో తన బాధ్యతలను విస్మరించదన్న హామీని ప్రధాని ఇవ్వవలెనని లేబర్ సభ్యుడు స్కినార్డ్ కోరగా ప్రధాని పై విధముగా ప్రకటించెను.

"మలయాలో మన ఆశయం ఒకటే మలయా ప్రజల సహకారంతో మలయాకు 'స్వతంత్ర అధినివేశ' ప్రతిపత్తి యివ్వవలెనని మనం ప్రయత్నిస్తున్నాము ఈ ప్రజల భద్రత, క్షేమం అనేవాటికి మన మీద బాధ్యతవున్నది కనుక తగిన అదను రానిదే అక్కడనుంచి మనం నిష్క్రమించము." అని అట్లీ వివరించెను

వలసరాజ్యాల సహాయమంత్రి లార్డ్ లిస్టోవెల్ నేడు ప్రభువులసభలో ప్రసంగిస్తూ మలయాలో పరిస్థితి క్రమంగా కుదుటపడుతున్నదని అన్నాడు బ్రిటిష్ ప్రభుత్వవలస పరిపాలనా విధానాన్ని వివరిస్తూ వెనుక కన్సర్వేటివ్ ప్రభుత్వంలో వలసమంత్రిగా ఉన్న లార్డ్ స్విన్టన్ చెప్పిన ఈ కింది అంశాలను లిస్టోవెల్ ఆమోదించెను.

(1) బ్రిటన్ వలసదేశాలలోని అన్ని వర్గాలకూ ధర్మకర్త. (2) ఆరోగ్యం, వ్యక్తిస్వాతంత్ర్యం, ఆర్థికాభివృద్ధి చేకూర్చటమే ముఖ్యాశయం. వీటికి తెల్లవారితో స్థానికప్రజలు సహకరించవలెను. (3) వలస పరిపాలనకు చివరమెట్టు స్వపరిపాలనమే కాని, అది ఏ విధంగా సాధించవలసినదీ పరిస్థితులను బట్టి మారుతూ ఉంటుంది. (4) స్వపరిపాలన ఇవ్వటానికి ముందు ఆ ప్రజలకు స్వయంగా పరిపాలించుకునే శక్తి రావాలి.

రష్యన్ విమానాలపై పర్షియా ఫిరంగి కాల్పులు

బాగ్దాద్, ఏప్రిల్ 13: క్రిందటి వారం పర్షియా ఇరాకీ సరిహద్దులను దాటివచ్చినందులకు సోవియట్ విమానాలపై పర్షియన్ ఫిరంగులు కాల్పులు జరిపినట్లు విశ్వసనీయమైన అనధికార వార్తల ద్వారా నేడిచట తెలియవచ్చినది.

అజర్బెయిజాన్ రాష్ట్రంలోని సారిజ్ నుంచీవస్తూ సోవియట్ విమానాలు, ఇరాకీ వాయవ్య సరిహద్దును, పర్షియా ఇరాకీ సరిహద్దు పట్టణమైన బానాను దాటినవని తెలుస్తున్నది. బానా పట్టణము పర్షియాలోని అర్డిలాన్ రాష్ట్రానికి చెందినది. రష్యన్ విమానాలు తూర్పు ఇరాకీ ఖుర్దిస్థాన్‌పై కూడా ఎగిరినవట.

మధ్యభారత మంత్రి

గ్వాలియర్, ఏప్రిల్ 13: విచారణలో నున్న ఒక ముద్దాయిని హైకోర్టు అనుమతి లేకుండా విడుదల చేయించినందుకు మధ్యభారత ఉప ప్రధానమంత్రి హోం శాఖామంత్రీ అయిన వి. ఎస్. ఖోడే గారు హైకోర్టుకు క్షమాపణ చెప్పుకొనిరి. ఖోడేగారిపై కోర్టుధిక్కార చట్టం కింద కేసు పెట్టబడియుండెను. కోర్టువారు ఖోడేను క్షమించి ఆయనను జైలుర్నుండి వదలివేసిరి.

నార్వేలో అమెరికన్ స్థావరాల నిర్మాణం?

మాస్కో, ఏప్రిల్ 13: "నార్వేలో మార్చిలో దిగిన అమెరికన్ రవాణా సహా సంఘం అక్కడ నౌకావైమానిక స్థావరాలను నిర్మించటానికై వచ్చినది అమెరికన్ సేనలకు ఉపయోగపడేట్లుగా నార్వే రవాణావ్యవస్థను సవరించటానికి కూడా ఈసంఘం పనిచేస్తుంది. ఈఖర్చుల నిమిత్తమై, అట్లాంటిక్ ఒడంబడిక రహస్యషరతు ననుసరించి, అయేఖర్చులో 100 కి 65 వంతులను అమెరికా అప్పుకింద ఇస్తుంది. మిగిలిన దానిని నార్వేభరిస్తుంది" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' నేడు ప్రకటించినది

ఫినిష్ డెమోక్రాటిక్ ప్రెస్‌ఏజన్సీలో ఓస్లోవిలేఖరి పంపినవార్తను 'టాస్' సేకరించి 'ప్రావ్దా'కు పంపినది.

జూన్‌లో శతావధాని వెంకటశాస్త్రి గారి ఆస్థానకవి పదవీస్వీకారం

విజయవాడలో మూడు రోజులపాటు సన్మానోత్సవం: ప్రత్యేక సంఘ నియామకం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

మదరాసు ప్రభుత్వంవారు కళాప్రపూర్ణ శతావధాని శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారిని ఆంధ్రకవితా పట్టభద్రాచార్యునిగ నియమించి ఆ పీఠము నధిష్ఠింపించుటకు జూనుమాస ప్రారంభంలో ప్రభుత్వ ప్రతినిధులు విజయవాడకు రానున్నారు. ఆ సందర్భమున విజయవాడలో తిరుపతికవుల సారస్వత ప్రతిభను గూర్చి, వెంకటశాస్త్రిగారి ప్రతిభనుగూర్చి వెల్లడించుటకును, శాస్త్రిగారిని గౌరవించుటకు మూడురోజులు సభలుచేయ సన్మానసంఘమొకటి నిన్న సాయంకాలం రామమోహన లైబ్రరీ హాలులో జరిగిన సభయందు, ఏర్పాటుచేయబడెను సభకు చెయిర్మను గా|| టి. వి. ఎస్. చలపతిరావు గారు అధ్యక్షత వహించిరి.

గ్రంథప్రదర్శనము, గాన కవితా చిత్రలేఖనా నృత్యకళాప్రదర్శనములు జరిపి, తిరుపతి వెంకటకవుల తైలవర్ణ చిత్రమును స్థాపించి, ఒక గ్రంథ సంపుటిని ప్రకటించుటకు నిశ్చయించిరి. 3 దినములు కళోత్సవములు జరుగును.

ఆహ్వానసంఘమునకు అధ్యక్షులు, శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు గారు, కా. భావనారాయణ, టి. వి. ఎస్. చలపతిరావు, చుండూరి వెంకటరెడ్డి, ఘంటపూడి వీరశరభయ్య, తంగిరాల రాఘవరావుగార్లు ఉపాధ్యక్షులు, కాటూరి వెంకటేశ్వరరావుగారు ప్రధాన కార్యదర్శి, విశ్వనాథ సత్యనారాయణగారు, దంటు శ్రీనివాస శర్మ, అన్నవరపు సుబ్బరావు నస్త, అయ్యంకి తాండవకృష్ణగార్లు వేరొకరు సహాయ కార్యదర్శులు. ఘ. సీతారామ శర్మగారు, కోశాధికారి. సభలో రూ. 200 వసూలైనవి.

గంటల పంచాంగం

విరోధి సం॥ చైత్ర బ॥ తృతీయ 1949 సం॥ ఏప్రిల్ 15 శుక్రవారం బ॥ తృతీయ రా 12 20 విశా ఘ 58 వర్జ్యం సా 7-13 ల 9-13 వ.

బ॥ చవితి ఏప్రిల్ 16 శనివారం బ॥ చవితి రా 10.15 అనూ ఘ 2 25 వర్జ్యం సా 7-49 ల 9-22 వ.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ చైత్ర బ॥ తృతీయ శుక్రవారం

కాశ్మీర్ సంప్రతింపులు

కాశ్మీర్ యుద్ధవిరమణ జనవరి మాసమున జరిగినది. అయినప్పటికీ, యుద్ధవిరమణ ప్రతిపాదనలను అమలుజరుపు విషయమున ఐక్యరాజ్యసమితి కమీషను సాగించుచున్న సంప్రతింపులు చెప్పుకొనదగినది ఏదీ సాధింపలేదు. సోమవారమువచ్చిన వార్తలనుబట్టి ఈ సంప్రతింపులందు సాక్షాత్తు ప్రతిష్టంభన ఏర్పడినట్లు తెలియవచ్చినది. యుద్ధవిరమణ అనునది కేవలము విరమణ మాత్రమే. దాని ననుసరించి ఏర్పడిన ప్రతిపాదనలను అమలుజరుపుటే అసలు సమస్య. సంధి సరిహద్దు విషయమునగాని, అజాదు కాశ్మీరుసేనలను రద్దుచేయు విషయమునగాని, ఇంతవరకు ఒప్పందమనునది కుదరలేదు. బుధవారము వచ్చిన వార్త ఒప్పందమునకు అవకాశం ఆశాజనకముగనున్నదని తెలియజేసినది. ప్రప్రథమముగా సంధి సరిహద్దునుగురించి, చర్చలు జరుగుననియు, ఆపరువాత, అజాద్ కాశ్మీరుప్రభుత్వ సేనల ప్రసక్తి ఎత్తుకొనబడుననియు సూచింపబడినది. ఇంత మాత్రముతో సమాధాన అవకాశములు ప్రకాశవంతమైనవని సంతసించుటకు వీలులేదు. ప్రప్రథమముగా సరిహద్దు విషయమున చర్చలు జరుపుటకు అంగీకారము కుదిరినంతమాత్రముతో అసలు దానిని గురించిన ఒప్పందము రాగలదను నది సందేహము. పాకిస్తాను ప్రభుత్వవైఖరి అట్టి భావమునకే దోహద మిచ్చుచున్నది. అనేక ప్రదేశములందు యుద్ధవిరమణము నాటికి వారున్న ప్రదేశమునుండి, ముందుకు సాగినట్లు వార్తలు వచ్చినవి. సరిహద్దుసంఘటనలు జరుగుచున్నవి. యుద్ధవిరమణకు విరుద్ధముగా, టిత్వాల్ ప్రాంతములందు సైనిక సమీకరణ జరుగుచున్నట్లు వార్తలు వచ్చినవి. యుద్ధమునకు అవసరమగు కందకములు త్రవ్వుతున్నట్లునూ, ఫిరంగి స్థానములు నిర్మించుచున్నట్లును తెలియవచ్చినవి. బుధవారమునాడు సరిహద్దు సంఘటనలను గురించి చాలినన్ని జరుగవలసిన సంప్రతింపులందు పాల్గొనుటకు పాకిస్తాను ప్రతినిధులు రాలేదట. ఇదేవిధముగ వారు ఇదివరకు రెండు పర్యాయములు రాక పోవుటవలన సమావేశములు, రద్దు కావలసివచ్చినవి. అయినప్పటికీ సంప్రతింపులు సఫలమైనట్లు ఒప్పందము కుదరకపోవుటకు ఇండియాయే కారణమని ప్రచారము చేయుటకు పాకిస్తాను సంకోచించుటలేదు.

అట్టి సమాధానము కుదరకపోవుటకు పాకిస్తాను వ్యవహార విధానమే మూలమని తెలియగలదు. ఒప్పందమునకు భారతప్రభుత్వము తన ఏర్పాటులను బహిరంగముగా తెలియజేసినది. అజాద్ కాశ్మీర్ సేనలను రద్దుచేయవలెననీ, సంస్థానములో ప్రవేశించిన గొండజాతివారు వెడలిపోవలెననీ, ముస్లిమేతరులున్న ప్రాంతములందు సంపూర్ణశాంతి ఏర్పడవలెననీ భారతప్రభుత్వము తెలియజేసిన షరతులందు ముఖ్యమైనవి. అజాద్ కాశ్మీర్ సేనల సమస్య ప్రతిష్టంభనకు దారితీయుటకుగల కారణము తేటతెల్లము. వీరికి, 32 డివిజనుల పదాతిదళమున్నది. ఆ సేనలలోని ఉద్యోగులు పాకిస్తాను సైన్యమునకుచెందినవారు. అజాద్ కాశ్మీర్ ప్రభుత్వ నిర్వహణ పాకిస్తానుమంత్రి గుర్మాని ఆధిపత్యమున జరుగుచున్నది. ఈ పరిస్థితిలో, అజాద్ కాశ్మీరుసైన్యముల రద్దుకు, వారిని, నిరాయుధుల చేయుటకు పాకిస్తాను సమ్మతింపక పోయిన ఆశ్చర్యము లేదు. ఆ సమస్య ప్రతిష్టంభనకు దారితీసినదనిన ఆశ్చర్యములేదు. అజాద్ కాశ్మీరుప్రభుత్వమును గుర్తింపమనీ, వారిసైన్యములను రద్దుచేయవలెననీ భారతప్రభుత్వము ఆదినుండీ పట్టుపట్టుతూవచ్చినది. అది జరిగినగాని, సంధి ఒప్పందము అనునది చర్చించుటకుకూడ సాధ్యముకాదని యుద్ధవిరమణ ప్రతిపాదనకాలమందు విస్పష్టముగ సమితి కమీషనుకు తెలియజెప్పినది. వాస్తవమునకు ఆ షరతుమీదనే యుద్ధవిరమణకు అంగీకరించినది. కాబట్టి ఉభయప్రతినిధులకు సమాధానము కుదుర్చ ప్రయత్నించుచున్న కమీషను సభ్యులు అజాద్ కాశ్మీరుసైన్యమును రద్దుచేసి, వారిని నిరాయుధులను కూడ చేయవలసినదని పాకిస్తానుకు నొక్కి చెప్పవలసి యున్నది. ఆ సమస్యను వదలి ముందు, సరిహద్దు నిర్ణయమును గురించి చర్చింప దలచుట అసలు సమస్యను వదలి అప్రధాన సమస్యను చేబట్టుటే అని చెప్పవలసియున్నది. సరిహద్దు నిర్ణయము అప్రధానమని వ్యాఖ్యానము కాదు. అన్నిటికన్న ముఖ్యము అజాద్ కాశ్మీర్ సైన్యముల సమస్య. పైన చెప్పినట్లు పాకిస్తాను ధోరణి చూచిన సరిహద్దు నిర్ణయ సమస్యకూడ పరిష్కారమగునట్లు లేదు. భారతసేనల ఆక్రమణలో నుండవలసిన ప్రదేశమును పాకిస్తాను సేనలు ఆక్రమించుచున్నవి. వాతావరణ పరిస్థితిని పురస్కరించుకొని భారతసేనలు, ఖాళీచేసిన ప్రదేశాలను ఆక్రమించుకొనుచున్నవి. పైగా, పాకిస్తాను ప్రముఖులు భారత ప్రభుత్వమును, భారత సైనిక సరిహద్దును విస్తరింపకోరుచున్నదని నిందించుచున్నారు. ఈ పరిస్థితిలో సరిహద్దు ఒప్పందము కుదురునను ఆశకు ఆస్కారము కనబడుటలేదు. పాకిస్తాను వ్యవహారధోరణి, సమాధానమునకన్న, సంఘర్షణకే ఎక్కువ దోహద మిచ్చుచున్నది.

ఇదే ఆఖరు లెజిస్లేటివ్ కపున్సిల్

మదరాసు, ఏప్రిల్ 13: ఈ నవంబరు ..... రాష్ట్రీయ శాసనసభ ..... ఎన్నికలు జరుగు ..... కపున్సిలు ..... మంత్రి ..... పత్రికా ప్రతినిధులతో చెప్పిరి.

అమెరికా ఇండియా రేడియో టెలిఫోన్

90 లక్షల వ్యయంతో నెలకొల్పుకోవాలని భారతప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: అమెరికాతో, టెలిఫోను సర్వీసును యీ సంవత్సరమే నెలకొల్పుటకు భారతప్రభుత్వం యోచిస్తున్నది. ఇందుకు 90 లక్షల 90 వేల రూ. లవ్యయమవుతుందని అంచనా వేయబడింది.

విదేశవార్తా సౌకర్యాలకు సంబంధించి, యీ నెలలో లండనులో సమావేశము జరుగుతుంది. ఈ సమావేశంలో కామన్వెల్తు, వార్తాసౌకర్యాల సమితి సమావేశంలో పాల్గొనుటకు భారతప్రభుత్వ వార్తాసౌకర్యాల శాఖామంత్రి సర్దార్ ..... లాల్ యీ వారాంతంలోగా లండన్ వెళుతున్నారు.

కామన్వెల్తు టెలికమ్యూనికేషన్సు సర్వీసుకు సంబంధించి, పాకిస్తాన్, సిలోను లు తప్ప మిగత అన్నిదేశరాజ్యాలు 1948 మేలో ఒక ఒడంబడిక కుదుర్చుకొన్నవి. బయటదేశాలతో కామన్వెల్తు రాజ్యాల టెలిగ్రాఫ్ సర్వీసులను విస్తృతం చేయుటకు ఒకబోర్డును నెలకొల్పుటకు యీ ఒడంబడికలో అవకాశం ఉంది. బయటిదేశాలకు టెలిగ్రాములు పంపుటకు భారతదేశం ఉపయోగించే కేబుల్సన్న ఇంగ్లాండ్ లోని కేబిల్ వైర్లెస్ కంపెనీ తొలుసచే.

ఈ ఒడంబడిక ననుసరించి, కేబిల్ వార్త ప్రసారకపద్ధతి, వైర్లెస్ లితో స్టేషన్లు-యివి కామన్వెల్తు ఉమ్మడి ..... జాతీయకరణ చేయబడింది. దీనిని భారతప్రభుత్వం సంపాదించుకొన్న తరువాత బొంబాయి లండనులమధ్య రేడియో ఫోటో సర్వీసు ఇండోనీషియాతో రేడియో టెలిగ్రాఫ్ సర్వీస్, యేర్పాటు చేయబడినవి. బ్రిటను అమెరికా, ఆస్ట్రేలియా, కెనడాలతో భారతదేశం ప్రస్తుతం రేడియో టెలిగ్రాఫ్ సంబంధం యేర్పాటు చేసుకొనియున్నది. జపానుతో రేడియో టెలిగ్రాఫ్ సంబంధం యుద్ధకాలంలో నిలిపివేయబడింది. ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ ఇరాక్ లతో టెలిగ్రాఫ్ సంబంధాలను యేర్పాటుచేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ప్రధానికి స్వగ్రామంలో సన్మానం

ఉద్యోగులకు ఉద్బోధ

రాజుపాల్యం ఏప్రిల్ 13: ప్రధాని పి.ఎస్. కుమారస్వామి రాజాగారు, స్వగ్రామం వచ్చినందున ప్రజలంతా సభచేసి వారికి సన్మానముసంగిరి. సుమారు 15 సన్మానపత్రములు చదువబడెను.

ప్రధాని కృతజ్ఞతలుచెల్పుచు, దేశంలో కమ్యూనిస్టుల దౌర్జన్యం ఎక్కువవుచున్నదనియు, దాన్ని అణచుటకు ప్రభుత్వానికి ప్రజలు తోడ్పడవలెననియు కోరిరి. కమ్యూనిస్టులు రాజ్యాధికారం తీసుకొన ప్రయత్నించుచున్నారనిరి. ప్రభుత్వం వారు ప్రజలకంతో మేలుచేయుటకే యత్నిస్తున్నారనియు, సుభిక్షం జనింపదా కీడన్యు ..... అందుకు నిదర్శనమనియు చెప్పిరి. ..... ఎక్కువగ ప్రస్తుతం చేయలేకపోయినచో ..... యుద్ధంలేక చేయజీవనకోరు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తియు ఆహారపరిస్థితి గురించి ..... ప్రభుత్వంవారు ..... తోడ్పడవలెనని కోరిరి.

ప్రభుత్వోద్యోగులు ప్రజలు ఒకరినొకరు ఆదరభావంతో మెలగుటకు పరిపాటయినని ..... ప్రాంత్రప్రభుత్వంయొక్క ..... కోరిరి.

ఆ. రా. కాంగ్రెసు కార్యవర్గ సభ

విజయవాడ, ఏప్రిల్ 11: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక యీనెల 22న తేదీన మదరాసులో ..... కాంగ్రెసు కార్యాలయమునందు ..... హైకోర్టుకు ..... జరుగును. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ..... రంగా గారు ఆహ్వానించిరి.

..... జిల్లా ..... లు ..... కోరబడినారు.

ఆఫ్రికా హా.రో.త్పత్తి

మదరాసు, ఏప్రిల్ 12: ఆఫ్రికాహా ..... ప్రభుత్వం ..... ఏప్రిల్ 15 తేదీ ప్రాంత ..... పత్రికా ప్రతినిధుల సమావేశము జరుగనున్నది ..... మంత్రి శ్రీయం. ..... పత్రికా ప్రతినిధులకు తెలిపిరి.

చైనా సంధిసమాలోచనల్లో ప్రధాన ఘట్టం

చాంగుకైషేక్ భవిష్యత్తే ముఖ్యసమస్య

నాన్కింగ్, ఏప్రిల్ 13: కామింటాంగ్ ఆక్రమిత చైనాకూ, కమ్యూనిస్టు ఆక్రమితభాగానికీమధ్య వివాదపరిష్కారాన్ని వీక్షించవలెనని నాన్కింగ్ మంత్రివర్గం నేటి సమావేశంలో చర్చించుటం సంధి సంప్రదింపులు ఆశాజనకంగానే ఉన్నవన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నది. కమ్యూనిస్టులతో సంప్రదింపులు జరుపుటకై పీపింగ్ కువెళ్లిన ప్రభుత్వ ప్రతినిధి హ్వాంగ్ షావ్ స్యూంగ్ రేపిప్పటికి వచ్చి తాత్కాలిక అధ్యక్షుడు లీసంగ్ జెన్ తో సంప్రదింపుల వివరాలను తెలియజేస్తారని తెలుస్తున్నది. ఇతడు తిరిగి పీపింగ్ వెళ్లినప్పుడు ప్రధాన సంప్రదింపులు జరుగగలవు. ఇతడు ఇతనితోపాటు మరి కొందరు ప్రభుత్వ ప్రతినిధులను పీపింగ్ కు తీసుకుని వెళ్లవచ్చును. ఈ అవసరపు ప్రతినిధులు, సంధిషరతులపై కమ్యూనిస్టులు చేసిన వ్యాఖ్యానాలలో సమాధాన పడి వచ్చును.

ప్రస్తుతం సమస్య అంతా ఈ క్రింది విభేదాలలోనే ఉన్నట్లు తెలుస్తున్నది. తాత్కాలికంగా తెరచాటుకు వెళ్లిన మార్షల్ చాంగ్ కైషేక్ యొక్క, అతని అనుచరులయొక్క భవిష్యత్తు ఒక ప్రధాన సమస్యగా పరిణమించేట్లు కనిపిస్తున్నది. చాంగ్ అనుచరులయొక్క సైన్యాలూ, చైనాలోని ప్రభుత్వ బంగారు నిలవలూ కూడా ముఖ్యసమస్యలే కాగలవు. యాంగ్ సీనది దక్షిణానికి కొన్ని సైన్యాలను తెచ్చిపెట్టవలెనన్న కమ్యూనిస్టు సంకల్పంకూడా సంధి పొసగటంలో ముఖ్యసమస్యగా ఉండగలదు.

చాంగ్ పై కమ్యూనిస్టు రేడియో విమర్శ

"దేశంలో దారుణరక్తపాతం జరగటానికి ప్రధాన కారకుడైన చాంగ్ కైషేక్ ను రక్షిస్తున్న నాన్కింగ్ ప్రభుత్వాన్ని వదిలివేసి ప్రజలకు యథేచ్ఛగా లొంగిపోవలసినది" అని పీపింగ్ కమ్యూనిస్టురేడియో నేడు కొమింటాంగ్ ఉద్యోగులకొక హెచ్చరిక చేసినది.

"చాంగ్ మిగవన్నూ, అతని అను చరుల మీదనూ తీవ్రచర్యలు తీసుకోనిదే శాంతి ఏర్పడదు. కొమింటాంగ్ పార్టీ జమీందార్లకూ, భూస్వాములకూ, పెట్టుబడిదారులకూ నిలయమైపోయినది. వీరంతా కలిసి మొదట చైనాను జపానుకు అమ్మజూశారు." అని ఆరేడియో హెచ్చరించినది.

1911 చైనా ప్రజావిప్లవానికి యాలకు ద్రోహంచేసి కొమింటాంగ్, చాంగ్ కైషేక్ అన్యాయంగా 1927 లో జరిపిన హత్యాకాండ జ్ఞాపకార్థం నేడే ప్రకటనచేయబడినది.

రాజకీయ ఖైదీల విడుదల

నాన్కింగ్ ప్రభుత్వం నేడు నాన్కింగ్ ప్రధాన చెరసాల లోని 70 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేయమని ఉత్తరువు వచ్చినది. అమెరికన్ డాలర్ కు 95 వేల చైనా డాలర్లనుండి 75 వేలకు దిగిపోయినది.

యాంగ్సీరంగంలో యుద్ధం

యాంగ్సీరంగంలో కమ్యూనిస్టులు లోగడ ఆక్రమించుచున్న స్థావరాలను తిరిగి ఆక్రమించుకొనుటకై ప్రభుత్వసేనలు ఎదురుదాడులు ప్రారంభించిరనీ, రెండుద్వీపాలు, రెండు స్థావరాలు ఆక్రమించబడినవనీ, చైనీస్ సెంట్రల్ న్యూస్ ఏజన్సీ ప్రకటించినది. కాని ఇది స్పష్టపడలేదు. యాంగ్సీ ఉత్తర తీరాన ఉన్న ..... స్థావరం కమ్యూనిస్టులచేతిలో పడినట్లు భావించబడుచున్నది.

షాంగై, ఏప్రిల్ 12: పుష్కలంగా వద్దు ఇచ్చే ప్రమంలో షాంగై నగరమును ఆక్రమించుకొనుటకు చైనా కమ్యూనిస్టులు అంగీకరించిరా రని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలియుచున్నది. నగరం అంటిలూ ప్రబలిన ..... వదంతులను ఎక్కవ ..... నమ్మకపోవడం ..... .

కమ్యూనిస్టులు గాని నగరం జోలికి రాకుండా ఉంటే 62,50,00 పౌనులు ఇచ్చుదంటూ ..... బ్యాంకర్లు చెప్పినట్లు తెలుస్తున్నది.

బీహారులో పవర్ ఆల్కహాల్ ఉత్పత్తి

పాట్నా, ఏప్రిల్ 13: బీహారు రివన్యూ మంత్రి కృష్ణవల్లభ సహాయగారు నేడు ఒక పవర్ ఆల్కహాల్ ఉత్పత్తి యంత్రాగారానికి ప్రారంభోత్సవము జరిపారు. భారతదేశ పంచదారాలను ఇది చాలా పెద్ద కర్మాగారము కాగలదు. రోజుకు 3000 గాలన్లు పూర్తి తయారు అవుతుంది.

ఇండొనీసియా సమస్య

ఐక్యరాజ్య సమితిలో చర్చ

లేక్ సక్సెసు, ఏప్రిలు 13: ఇండొనీసియా సమస్య గూర్చి నేడు ఐక్యరాజ్యసమితిలో రష్యను ప్రతినిధియగు ఆంద్రే గోమికో గారు సన్యసించుచూ యిట్లు చెప్పిరి: గత 3 సం॥ నుండియు ఇండొనీసియా సమస్య చర్చింపబడుచున్నది. కాని భద్రతా మండలి ఆసమస్యను యింతవరకు పరిష్కరింపలేదు. ఇండొనీషియాలోని విదేశీయ సైన్యములు అచటినుండి తొలగింపబడవలెను. సాయుధ దళములు దండయాత్ర సాగింపబడెను. ఈ దండయాత్ర ఇండొనీసియా రిపబ్లిక ప్రభుత్వము ఆహుతిగొనెను. అచటి విదేశీసేనలు యింకా తొలగింపబడలేదు. అచటినుండి డచ్చిసేనలు తొలగింపబడుటకున్న ఇండొనీషియాలో యుద్ధమును ఆపుమట్టించుటకున్న అక్కరకురాగల నిర్ణయములు చేయబడవలెను. అట్టి నిర్ణయములు జరుగకుండా అమెరికా ఇంగ్లండులు తమశక్తికొలది కృషిచేసి ఆటంకపరచెను. భద్రతామండలిలోని అన్ని రాజ్యాల ప్రతినిధులు గల ఒక కమిటీని నియమించి ఇండొనీసియాకు పంపవలెనని రష్యా ఒక సలహాయిచ్చెను. కాని, యీ సలహాను అనుసరించకుండుటకు కల్పించదలచిన ఆటంకములు కల్పింపబడెను. ఈప్రతిపాదనను ఫ్రాన్సు ప్రతినిధి వీటోచేసి త్రోసివేసెను. ఈవిధంగా ఇండొనీసియా కంటె పోలెండు దేశానికి యీ భద్రతామండలి ఎక్కువ సహాయము చేయుచున్నది. ఈ ఐక్యరాజ్యసంస్థయొక్క అధికారమును కొన్ని రాజ్యాలు తమ స్వలాభప్రయోజనములకై వినియోగించుకొనుచున్నవి. ఈ పరిస్థితులకు నిందార్హు లెవరు? వీటో అధికారమును రష్యా ఉపయోగించుచున్నదనియు అట్టి అధికారమును రష్యా అక్రమంగా వినియోగించుచున్నదనియు ఇతర రాజ్యాలవారు నిందించుచున్నారు. కాని ఇండొనీషియావ్యవహారములో జరుగుచున్న అక్రమములకును రష్యాయు వీటో అధికార వినియోగమునకు సంబంధంలేదు. వలస రాజ్యాలలో ప్రజాస్వాతంత్ర్యోద్యమమును అణచివేయుటకు పూనుకొనిన రాజ్యాలు మరొక మహాసంగ్రామమునకు కత్తిని పైకెత్తియుచున్నారు.

అసెంబ్లీ అంగీకారం

ఫ్లషింగ్ మెడోస్, ఏప్రిల్ 12: ఇండొనీషియా సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశ ప్రణాళికలో చేర్చవలెనని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నేటి రాత్రి నిర్ణయించినది. ఈ నిర్ణయమునకు అనుకూలంగా 41 మంది, ప్రతికూలంగా 3 గురు వోటు చేసిరి. 12 మంది వోటు చేయకుండా తటస్థంగా ఊరుకున్నారు. తటస్థంగా ఊరుకున్న దేశములలో ఆర్జెంటీనా, డెన్మార్క్, స్వీడెన్, ఫ్రాన్సు, లగ్జెంబర్గ్, బ్రిటనులు ప్రధానమైనవి. ఇండొనీషియా సమస్యపై చర్చ వాయిదా వేయవలెనని నార్వే చేసిన ప్రతిపాదన వీగిపోయింది; ప్రతిపాదనకు అనుకూలంగా 10 వోట్లు వ్యతిరేకంగా 40 వోట్లు వచ్చినవి.

ఇండొనీషియా సమస్యను చర్చించవలెనని ఇండియా ఆస్ట్రేలియా చేసిన ప్రతిపాదనను ప్రతిఘటించుచూ హాలెండు ప్రతినిధి ఈ విధంగా ఉపన్యసించెను:— జనరల్ అసెంబ్లీలో ఈ విషయం మీద చర్చ జరపడంవలన ఉభయపక్షములమధ్య పైరస్యం హెచ్చుట్టతప్ప ఆపురుండిగాని సమస్యాపరిష్కారం సుగమం కాదు." నార్వే ప్రతినిధి హాలెండువాదమును బలపరుచుచూ జనరల్ అసెంబ్లీకి ఇండొనీషియా సమస్యను చర్చించే అధికారమే లేదన్నాడు.

ఇండియా ప్రతినిధి సెటల్వాడ్ నార్వే హాలెండుల వాదమును తీవ్రంగా ఖండించెను. ప్రాగ్దక్షిణ ఆసియాసంతటినీ యీ సమస్య హృదయశల్యంగా బాధించుచున్నదనీ, న్యూఢిల్లీలో 19 రాజ్యాలు ఈ సమస్యను చర్చించుటకు ప్రత్యేకంగా జరిపిన సమావేశమే అని సమకున్న ఆందోళనకు నిదర్శనమనీ చెప్పెను. నెదర్లాండ్సు ..... భద్రతామండలి రెండేళ్లనుంచి ఈ సమస్యను పరిష్కరించలేకపోయింది. భద్రతామండలికి చేసేదు ఇవ్వవలెనన్న ఉద్దేశ్యంలోనే జనరల్ అసెంబ్లీలో కూడా ఈ విషయమై చర్చ జరపవలెనని మేము కోరుచున్నాము. జనరల్ అసెంబ్లీకి ఈ విషయమై చర్చ జరిపే అధికారం లేదనటం అర్థరహితం. నెదర్లాండ్సు రిపబ్లిక్ తో అంతర్జాతీయ ఒడం బడికలు అనేకం చేసుకున్నది. ఇండొనీషియా రిపబ్లిక్ కు స్వతంత్రరాజ్యానికి ఉండవలసిన ప్రధాన లక్షణాలన్నీ ఉన్నవి. రిపబ్లిక్ అంతర్జాతీయంగా గుర్తించబడినది" అని సెటల్వాడ్ గారు అనిరి. అనంతరం ఇండొనీషియా సమస్య రాజకీయ సంఘంలో చర్చకు దాఖలు చేయబడినది.

అమెరికా బడ్జెట్

ప్రజా ప్రతినిధులసభ ఆమోదము

వాషింగ్టన్, ఏప్రిల్ 13: రాబోవు జూలైలో ప్రారంభమగు ఆర్థికసంవత్సరమునకు, అమెరికారక్షణకై 15,90,31,16,000 డాలర్లు ప్రత్యేకించు బిల్లును అమెరికను ప్రజాప్రతినిధిసభ ఒక్క మార్పు గూడా లేకుండా అంగీకరించి దానిని సెనేటు ఆమోదమునకై పంపిరి.

కాశ్మీర్ చర్చలకు పాకిస్థాన్ గైర్ హాజర్

1 వ పేజి తరువాయి

భారత సేనానులు పాకిస్థాన్ సేనానులను ఎన్నోసార్లు కలుసుకున్నప్పటికీ ఫలితం లేకపోవటాన భారత ప్రభుత్వం, ఈ విషయాన్ని ఇప్పుడు మధ్యవర్తి సంఘానికి ప్రతిపాదించినది.

ఊరిరంగంలో లెద్రీగల్లీ, పేరకంగీ, అనే రెండుస్థావరాలను భారతసైన్యాలు ఖాళీచేయగా పాకిస్థాన్ సేనలు ఆక్రమించినవి. గురెజ్ రంగంలో పాకిస్థాన్ సేనలు ఇదేవిధంగా బుర్జిల్ కనుమను, ఆక్రమించుచున్నవి. ఈ స్థావరాలు భారతసేనల రక్షణకిందనే ఉండవలెనని లోగడ ఉభయపక్షాలూ ఒక ఒడంబడికకుకూడా చేసుకున్నవి. టిత్వాల్ రంగంలో పాకిస్థాన్ సేనలు ఒకగ్రామాన్ని ఆక్రమించుకుని అక్కడ పఠాన్ తెగలవారిని నెలకొల్పినవి.

టిత్వాల్ రంగంలో శత్రు సంచలనం

టిత్వాల్ రంగంలో యుద్ధవిరమణ గీత కుఅవతలపక్క పాకిస్థాన్ సేనలో విశేష సంచలనంకనిపిస్తున్నదని శ్రీనగర్ నుండి ఎసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఈరంగంలోని అగ్రస్థావరాలకు పాకిస్థాన్ అదనపుసేనలను యుద్ధసామగ్రులను చేరుస్తున్నదని తెలుస్తున్నది. ఈవిధమైన సంచలనం యుద్ధవిరమణ నిబంధనలను ఉల్లంఘించుటయేనని హెచ్చరింపబడుతున్నది. ఏప్రిల్ 7వ తేదీరాత్రి పాకిస్థాన్ సేనలు టిత్వాల్ కు 8 మైళ్ళ దూరాన ఉన్న స్థావరాలను ఆక్రమించుకుని కందకాలను త్రవ్వినవని తెలుస్తున్నది.

కరాచీలో ఆశాభావం

కరాచీ, ఏప్రిల్ 12: కాశ్మీర్ విషయమై ఇండియా పాకిస్థాన్లకు త్వరలోనే ఒడంబడిక కుదిరే అవకాశం కనిపిస్తున్నదని నేడిచ్చట అధికారవర్గాలు ప్రకటించబడినది. ప్రతిష్టంభన ఏర్పడినదన్న వార్తలు ఈ ప్రకటనలో ఖండించబడినవి.

"అజాద్ కాశ్మీర్" ప్రభుత్వ భవిష్యత్తును గురించి, యుద్ధవిరమణ ఒడంబడిక జరిగిన తరువాతనే చర్చలు జరుప బడునని తెలుస్తున్నది.

కాశ్మీర్ మధ్యవర్తి సంఘ సభ్యులు డా॥ లొజానో, కార్లోస్ గ్విజానేలు లె॥ జనరల్ డెల్వాయితో కలిసి నేడు రావల్పిండికి వచ్చిరి. పాకిస్థాన్ సేనల పరిశీలన మధ్యవర్తులు రావల్పిండిని తమ కేంద్రస్థావరంగా ఏర్పాటు చేసుకొనెదరు.

సమస్యపై బటేవియాలో సభ

బటేవియా, ఏప్రిలు 14: ఇండొనీషియా యుద్ధము చేయుచున్న ఉభయపక్షములను రాజీ చేయవలెనని మరొకపర్యాయము సమాధాన సంప్రతింపులు సాగింపబడినవి. ఈ సమాధాన సమాలోచనలసభ నేడు ఐక్యరాజ్యసమితి కమిటీ యాజమాన్యమున బటేవియా నగరంలోని హోటలునందు సమావేశమైనది. ఈసభకు పత్రికా ప్రతినిధులను రానీయలేదు.

జోగ్జకర్తాలో తిరిగి ఇండొనీషియా రిపబ్లికను ప్రభుత్వమును నెలకొల్పుటకు అంగీకరించవలెనని ఇండొనీషియా ప్రతినిధివర్గము వాదించుచున్నది. ఇటీవల డచ్చిసేనల చర్యల మూలంగా జోగ్జకర్తాలోని ప్రభుత్వము అచటినుండి తొలగింపబడెను. ఉభయపక్షములు యుద్ధమును విరమించవలెనను ఒడంబడికతో సమన్వయించి ఇండొనీషియా రిపబ్లికు ప్రభుత్వ పునఃప్రతిష్ఠాపన విషయమై ఆలోచించవలెనని డచ్చిప్రభుత్వ ప్రతినిధులు వాదించుచున్నారు.

జనరల్ చౌదరి

హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరలు చౌదరిగారు బుధవారం నాడు ఉపసంహరణ వెళ్లిరి. వారు అక్కడ ఆరు రోజులుండి తిరిగి ఏప్రిల్ 20 న హైదరాబాద్ కు వచ్చెదరు.

బళ్లారి రాఘవ స్మారకచిహ్నానికి స్థలం

మదరాసు, ఏప్రిల్ 13 బళ్లారి రాఘవాచార్యులు స్మారకచిహ్నముగ భవన నిర్మాణమునకుగాను మదరాసు ప్రభుత్వము స్థలము మంజూరు చేసినదని పరిశ్రమల మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు పత్రికా ప్రతినిధులతో చెప్పిరి.

యుద్ధవిరమణ ఉల్లంఘన

కాశ్మీర్ కమిషన్ కు ఇండియా అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: పాకిస్థాన్ కాశ్మీర్ లో యుద్ధవిరమణ ఒప్పందము భగ్నపరచుచున్నదని చెప్పి భారతప్రభుత్వం ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమిషనకు అధిక్షేపణపత్రమును దాఖలు చేయనుందని అధికారవర్గాల తెలియవచ్చినది.

తాత్కాలిక యుద్ధ విరమణ ఒడంబడిక జరిగిన తర్వాత పాకిస్తాన్ సైన్యములు ఆ ఒడంబడికను విరుద్ధముగా యూరీ, నౌషెరా, టిత్వాల్ రంగములలో అనేక కొత్త స్థానములను ఆక్రమించుకొన్నవి. ఈ ఉల్లంఘనముల గూర్చి ఎప్పటికప్పుడు భారత సైన్యాధికారులు సమితి పరిశీలకులకు తెలియచేయుచునే యున్నారు.

ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలో చెప్పిన ప్రకారం అయితే పాకిస్తాన్ సైన్యములు కాశ్మీర్ నుండి ఈ పాటికి తరలి పోయి ఉండవలసింది. పాకిస్తాన్ సైన్యములు తరలిపోలేదు సరికదా పై పెచ్చు కొత్త స్థావరములను ఆక్రమించు కొనుచున్నవి.

సమితి సభ్యత్వానికి ఇజ్రేల్ దరఖాస్తు

కార్యక్రమంలో చేర్చుటకు సమితి నిర్ణయం

ఫ్లషింగ్ మెడోస్, ఏప్రిల్ 13: సమితి సభ్యత్వానికై ఇజ్రేల్ పెట్టిన దరఖాస్తును చర్చనీయాంశాలలో చేర్చుటకు సమితి సర్వసభ్య సమావేశం నేడు అంగీకరించినది. 47 మంది అనుకూలంగానూ, 7 గురు ప్రతికూలంగానూ ఇద్దరు తటస్థంగానూ, వోటుచేసిరి. ఈ దరఖాస్తును సమితి రాజకీయసంఘం చర్చించవలసినదని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి జఫ్రుల్లాఖాన్ చేసిన ప్రతిపాదనను సర్వసభ్య సమావేశం ఆమోదించినది. దీనికి 31 మంది అనుకూలంగానూ 18 మంది వ్యతిరేకంగానూ వోటుచేసిరి.

అట్లాంటిక్ ఒడంబడిక: రష్యా ఖండన

1 వ పేజీ తరువాయి

సంపూర్ణముగా కాగలవనిరి.

బ్రిటన్-ఈజిప్టు సంబంధముల విషయమై ప్రస్తావించుచు, బ్రిటిష్ సైనికులను తొలగించవలెనని ఈజిప్టు కోరిన కోర్కెను భద్రతాసంఘము చర్చించి యుండినప్పటికీ బ్రిటిష్ సైనికులు యింకను అచ్చట నున్నారని రష్యా ప్రతినిధి చెప్పెను.

పశ్చిమ యూరోపు యూనియను విషయమై రష్యా ప్రతినిధి ప్రస్తావించుచు, సోవియటు యూనియనుకును, ప్రజల స్వాతంత్ర్యమునకును ప్రతికూలముగా బ్రిటను అమెరికాలు రాజ్యముల కూటములను యేర్పరచుచుండెననిరి. పశ్చిమ యూరోపు యూనియను ఐక్యరాజ్యసమితి సిద్ధాంతములకు విరుద్ధమనిరి.

వీటో విషయమై ఆయన ప్రస్తావించుచు, వీటో అధికారము లేకపోయిన యెడల భద్రతాసంఘము ఆంగ్లో-అమెరికన కూటమి చెప్పు దానిని గ్రుడ్డిగా అనుసరించుసంస్థయగు ననిరి.

అట్లాంటిక్ ఒడంబడిక విషయమై ప్రస్తావించుచు, బ్రిటన్ అమెరికాలు అనేక సైనికస్థావరములను, ముఖ్యముగా సోవియటు యూనియను దగ్గరగా ఏర్పరచుచుండెననిరి. నార్వే ఒడంబడికలో చేర్చుట అమెరికాయొక్కయు, ఒడంబడికలో చేరిన యితరదేశముల యొక్కయు గొంతెమకోర్కెలను చిహ్నమని అన్నారు, అనివేసిన మాత్రమే నమ్ముదురని రష్యా ప్రధాన ప్రతినిధి చెప్పెను.

తూర్పు పంజాబులో కొత్త మంత్రివర్గం

సాచార్ ప్రభృతుల ప్రమాణస్వీకారము

సిమ్లా, ఏప్రిల్ 13: తూ. పంజాబు ఎసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన నాయకుడుగా ఎన్నుకొనబడిన శ్రీ భీమసేన సచార్ గారు తూర్పుపంజాబు ప్రధానిగా నేడు ప్రమాణము స్వీకరించిరి. ఇంకా నలుగురు మంత్రులు, చౌదరీ లాహిరిసింగు, సర్దార్ ప్రతాప్‌సింగ్, సర్దార్ ఉజ్జల సింగ్, సర్దార్ జోగిందర్‌సింగ్ గారలు ఆయనతోపాటు ప్రమాణము స్వీకరించిరి.

మీరట్ కుట్రకేసులో ఖ్యాతివహించిన లాలా కాపర్‌నాథ్ సేగల్ ఉపమంత్రిగా ప్రమాణము స్వీకరించెను.

ప్రతిపక్షులకు రెండు స్థానములు

దరిమిలాను యింకా యిద్దరు మంత్రులను తాను ఎన్నుకొనుననీ, తన నాయకత్వమునకు ప్రతికూలముగా నున్న వారినుండి ఈ యిద్దరు మంత్రులు ఎన్నుకొనబడుదురని, వారిలో ఒకరు హరిజనుడుగా నుండునని ప్రమాణ స్వీకారానంతరము లాలా భీమసేన సాచార్ గారు చెప్పిరి.

అధిష్ఠానవర్గమునకు ఒకసమస్య

నేటిసాయంకాలము సిమ్లాలో ప్రమాణస్వీకారము గావించిన భీమసేన సాచార్ మంత్రివర్గము కాంగ్రెస్ అధిష్ఠాన మంత్రివర్గమునకు ఒక సమస్య కల్పించినది. ఈ నూతన మంత్రివర్గముయొక్క భవిష్యత్తు అనిశ్చితమని అభిజ్ఞ కాంగ్రెస్ వర్గముల వారు చెప్పిరి. తూ. పంజాబురాష్ట్రము అనేక క్లిష్ట సమస్యల నెదుర్కొనవలసి యుండుటచేత సంకీర్ణ మంత్రివర్గము నేర్పరుపవలసినదని కాంగ్రెసు అధిష్ఠానవర్గము వారు తూ. పంజాబు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ క్రొత్తనాయకుని కోరినని తెలియుచున్నది. కాంగ్రెస్ పార్లమెంటరీసభ కమిటీతో చర్చించినమీదట శ్రీ సాచారుగారు ఈ సలహాను సిరసావహింప నంగీకరించెననియు 7 గురితో కూడిన మంత్రివర్గము నేర్పరిచి, ఆ మంత్రివర్గములో తనతో సహా నల్గురు మంత్రులను తన్ను సమర్థించినవారి నుండియు, ఇద్దరిని తనకు ప్రతికూలముగా వోటుచేసినవారినుండియు, ఒక హరిజనుని నియమింప నంగీకరించెననియు తెలియుచున్నది. కాని కాంగ్రెస్ అధిష్ఠానకతో చేసికొన్న యీ ఒడంబడికకు భిన్నముగా క్రొత్తనాయకుడు మంత్రివర్గము ప్రమాణము స్వీకరించుటకు పూర్వమూ తని మంత్రివర్గములోని వారి పేర్లను అధిష్ఠాన వర్గమునకు అందజేయజాలక పోయెనని తెలియుచున్నది. ఇదిగాక తూ. పంజాబు కాంగ్రెస్‌పార్టీలో అనేకవర్గములున్నవి. డా॥ గోపీచంద్ భార్గవాకు బలీయమగు పార్టీ, సాచారుకు బలీయమగు పార్టీలుకలవు. ఈ వర్గములలోనివారు ఒకసారి ఒకరిపైపు ఒకసారి మరియొకరిపైపు చేరుచుందురు. కనుక మంత్రివర్గము స్థిరమైనదిగా నుండునట్లు చూచు బాధ్యత కాంగ్రెస్ అధిష్ఠానవర్గముపై నున్నది. ఈ కారణముచేత త్వరలో పరివర్తనలు జరుగునని ఇచ్చటి కాంగ్రెస్ వర్గములవారు భావించుచున్నారు.

'అట్లాంటిక్ సమాఖ్య రష్యా బ్రిటన్ల పాత ఒడంబడికను ఉల్లంఘించదు'

సోవియెట్ ఆరోపణకు బ్రిటిష్ సమాధానం

లండన్, ఏప్రిల్ 13: 1942 లో బ్రిటన్, రష్యాలు కుదుర్చుకొన్న మైత్రి ఒడంబడికను, అట్లాంటిక్ ఒడంబడిక ఉల్లంఘించుచున్నదను ఆరోపణ కేవలము అసత్యమని తెలుపుతూ, బ్రిటిష్ ప్రభుత్వం నిన్న సోవియట్ రాయబార కార్యాలయమునకు ఒక లేఖపంపినది. మార్చి 31 సోవియట్ రష్యా పంపిన లేఖకు యిది సమాధానము.

సోవియట్ రాయబార కార్యాలయమునకు బ్రిటన్ పంపిన లేఖ నేటిరాత్రి ప్రచురించబడింది.

"సోవియట్ యూనియన్ బ్రిటన్‌లు కుదుర్చుకొన్న ఒడంబడికలోని 9 వ నిబంధనకు, అట్లాంటిక్ ఒడంబడిక విరుద్ధమైనది కాని, యుద్ధానంతరం, మిత్రమండలి రాజ్యాల 2 పంథాలకు విరుద్ధమైనది కాని కాదు. ఉభయులలో ఎవరిపైనైనా దాడిచేయుటకు ఏర్పడిన రాజ్యాల కూటమిలో, ఉభయులలో యెవరూ చేరరాదని ఆంగ్లో-సోవియట్ ఒడంబడిక 7 వ నిబంధన శాసిస్తున్నది. అయితే, అట్లాంటిక్ ఒడంబడిక దురాక్రమణ నెదుర్కొనుటకే ఉద్దేశింపబడినది.

ప్రపంచం రెండు శత్రుకూటములుగా చీలిపోయిందని, 1947 లో కామిన్‌ఫారం లోనూ, తదితర సందర్భాలలో రష్యా ప్రకటించింది. ఈ ప్రకటనకు, ఆంగ్లో-సోవియట్ ఒడంబడికలోని 5 వ నిబంధనకు ఎలా పొంతనం కుదుర్చగలరో అర్థమగుటలేదు.

సోవియట్ ఆక్రమిత జర్మనీలో, సోవియట్ అధికారులు పోట్స్‌డాం ఒడంబడికలో ప్రతి ఒక షరతును ఉల్లంఘించారు. తత్పర్యవసానంగా బెర్లిన్‌పై సోవియట్ దిగ్బంధన తటస్థించింది.

1942 ఒడంబడికను రష్యా చిత్తశుద్ధితో అనులుజర్పుటలేదు. రాజ్యవిస్తరణ చర్యలకు, యితర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో తాను కల్పించుకొంటున్న జోక్యానికి, ఒడంబడికషరతుల ప్రకారం తాను నిర్వర్తించవలసిన విధులకు రష్యా యెలా సమన్వయం కుదుర్చగలదో బ్రిటిష్ ప్రభుత్వమునకు అవగతం కావడంలేదు.

పాశ్చాత్య ప్రపంచం తన ఆర్థిక రాజకీయ పునరుద్ధరణ కృషిని సంఘటిత పరచుకొంటున్నది. అదృష్టవశాత్తు ఆశాపూరితమైన ఉజ్వల భవిష్యత్తు పాశ్చాత్య ప్రజలు ఎదురు మాడగల అవకాశం లభించింది.

పాశ్చాత్యప్రపంచము తనబలమునుకూడ దీసుకొనుచూ సౌభాగ్యంకోసం కృషి చేస్తుంటే, యీ కృషి తనపై జబ్బతీయుడానికేనని రష్యా యెందుకు ఊహించుకోవాలి" అని బ్రిటన్ తన లేఖలో ప్రశ్నించింది.

జలియన్ వాలాబాగ్ వీరుల సంస్మరణ

జ్ఞాపకచిహ్నాలపై రాష్ట్రపతి పుష్పదామము

అమృతసరము, ఏప్రిల్ 13: 1919 సం॥ములో జలియన్‌వాలాబాగ్ లో ప్రాణములు గోల్పోయినవారి జ్ఞాపకచిహ్నముపై నేడు రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్యగారి పక్షమున పుష్పగుచ్ఛము ఉంచబడెను. తూ. పంజాబు గవర్నరు శ్రీ త్రివేది, నూతన తూ. పంజాబు ప్రధాని భీమసేనసాచార్, డా॥ గోపీచంద్ భార్గవా, శ్రీమతి అరుణ అసఫాలీ, బొంబాయి, ఒరిస్సా, రాజపుటానా, తూ. పంజాబు రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీల పక్షమునకూడ స్మారక చిహ్నముపై పుష్పగుచ్ఛము లుంచబడెను. నేడు, జలియన్ వాలాబాగ్ చిత్రవధ 30 వ సాంవత్సరికమగుటచే ఈ సంస్కారము జరిగెను. మిలిటరీవారు, పోలీసులు అచ్చట ప్రాణములు గోల్పోయిన వారికి జోహారులొసంగిరి. అచ్చట జరిగిన బహిరంగ సభలో స్వాతంత్ర్య పోరాట సమయమున ప్రాణము లర్పించిన వీరపుంగవులకు జోహారు లర్పింపబడెను.

ఇండియాజనపనారలో ప్లేగు క్రిములు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: ఇండియాలో ఉత్పత్తి అయే జనపనారలో ప్లేగు క్రిములు అంటుకొని ఉంటవనీ, భారత దేశ పు జనపనారను దిగుమతి చేసుకొనుటవల్ల తమ దేశములలో ఇటీవల ప్లేగు వ్యాపించిందనీ, పెరూ ఆర్జెంటినా దేశములు ఆరోపణ చేసినవి. ఈ ఆరోపణలోని సత్యాసత్యములను విచారించుటకు భారత ప్రభుత్వం డా॥ ఆర్. బి. లాల్‌ను ద. అమెరికాకు పంపుతున్నది. స్వ. వి.

కాశీవద్ద ముస్లిం గూఢచారి అరెస్టు

కాశీ, ఏప్రిల్ 13: భారత ప్రభుత్వముపై ప్రతికూల కార్యక్రమం సాగిస్తున్న ఒక ముస్లిం గూఢచారిని పోలీసులు గత ఆదివారం నాడు అజంఘర్ జిల్లాలో అరెస్టుచేశారు. ఈ మెనర్ద ఆక్షేపణీయమైన కరపత్రాలు కొన్ని దొరికినవి.

ఇశ్రేల్ సిరియా యుద్ధ విరమణ ఒడంబడిక

అకాబానుండి బ్రిటిష్ సేన ఖాళీ చేయదని మేహ్యూ ప్రకటన

డెమాస్కస్, ఏప్రిల్ 13: ఇశ్రేల్, సిరియా ప్రభుత్వాలు యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు చేసినవని నేటిరాత్రి ఇచ్చట అధికారరీత్యా ప్రకటించబడినది. శాశ్వతసమాధానమును కుదుర్చుకొనుటకై ఉభయ ప్రతినిధులు నేడు సంప్రదింపులు ప్రారంభించిరి. సిరియా, ఇశ్రేల్ సరిహద్దులలో ఉన్న మిష్మర్ దగ్గర ఈ సంప్రదింపులు జరుగుతున్నవి.

జర్మనీలో రబ్బర్ పెట్రోల్, బొగ్గు, కృత్రిమ ఉత్పత్తి నిషేధం

బెర్లిన్, ఏప్రిల్ 13: జర్మనీ లో, రబ్బర్ పెట్రోల్, బొగ్గు, యింకా అనేక యుద్ధోపయోగకరమైన వస్తువులను కృత్రిమంగా ఉత్పత్తి చేయడంపై నిషేధం పెట్టుటకు, ముగ్గురు పాశ్చాత్య మిలిటరీ గవర్నర్లు సమ్మతించారు.

అకాబాలో బ్రిటిష్ సేన

లండన్, ఏప్రిల్ 13: "ట్రాన్స్ జోర్డాన్ ఇశ్రేల్ సరిహద్దులకు సమీపంలో ఉన్న ట్రాన్స్ జోర్డన్ రేవుపట్టణం అకాబాలో బ్రిటిష్ సేనలు ఇంకా ఎంత కాలం ఉండబోతున్నవి?" అని కామన్సు సభలో లేబర్ సభ్యుడు సేగల్ వేసిన ప్రశ్నకు బ్రిటిష్ విదేశాంగ శాఖా మంత్రి మేహ్యూ నేడు సమాధానమిస్తూ ప్రస్తుతం తమ సేనలను ఉపసంహరించుకోవలసిన అవసరం కనిపించటం లేదని అన్నాడు.

"ట్రాన్స్ జోర్డన్ ప్రభుత్వం కోరినందువల్ల బ్రిటిష్ సైన్యాలు అక్కడ ఉంచబడినవి. వాటి అవసరం ఉన్నంతవరకూ అవి అక్కడనే ఉంటవలవు." అని మేహ్యూ అన్నాడు.

సేగల్ :- ఇశ్రేల్ అకాబాసింధుశాఖ అవతలిఒడ్డును ఆక్రమించుకుని అక్కడ సరిక్రొత్త రేవును నిర్మించదలచుకున్నప్పుడు మనసేనలు ఆ గ్రామాన్ని ఆక్రమించుకున్నందువల్ల ట్రాన్స్ జోర్డాన్‌కు కలిగే లాభమేమిటి?

మేహ్యూ :- బ్రిటిష్‌సేనల ఉనికి అవసరమనే భావిస్తున్నాను.

విలియంవార్బే (వామపక్ష కార్మిక సభ్యుడు) :- ఇశ్రేల్ - ట్రాన్స్‌జోర్డన్ యుద్ధవిరమణ షరతులకు అనుగుణంగా మనసేనలనుకూడా అకాబానుండి ఉపసంహరించుకుని, సర్వత్రా జరుగుతున్న సమాధాన ప్రయత్నాలకు మనం ఎందుకు తోడ్పడకూడదు?

మేహ్యూ :- బ్రిటిష్‌సేనల ఉపసంహరణ శాంతిప్రయత్నాలకు దోహదమిస్తుందని నేను భావించను.

ట్రాన్స్‌జోర్డన్‌కు అప్పు

పాలస్తీనా అరబ్ శరణార్థులకు వసతి సౌకర్యాలను ఏర్పరచటానికై బ్రిటన్ వడ్డీలేకుండా 10 లక్షల పౌన్లను ట్రాన్స్ జోర్డన్‌కు ఇవ్వనున్నదని మేహ్యూ నేడు కామన్సులో ప్రకటించెను.

కరాచీలో థాకిన్ నూ

బర్మాకు ఆర్థిక సహాయం విషయమై పాకిస్థాన్ ప్రధానితో చర్చించే సూచన

కరాచీ, ఏప్రిల్ 13: పాకిస్థాన్ ప్రధాని లియాకత్‌అలీఖాన్‌ను కలుసుకొనడానికి బర్మా ప్రధాని థాకిన్‌నూ నేటి రాత్రి న్యూఢిల్లీనుండి విమానంలో ఇచ్చటకు వచ్చెను. రేపు లియాకత్‌అలీని కలుసుకున్నప్పుడు బర్మాకు పాకిస్థాన్ ఆర్థిక సహాయంచేసే విషయమై చర్చ జరగవచ్చుననీ, అయితే బర్మాప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి ఇట్టి కోరికచేసినా ఇంతవరకు తెలుపలేదని, థాకిన్‌నూ విలేఖరులకు తెలియజేసెను.

తాను రంగూన్‌కు వెళ్ళేటప్పుడు తిరిగి పండిత నెహ్రూని కలుసుకుంటాననీ, ఇండియా, పాకిస్థాన్ ప్రధానులతో జరిపిన చర్చల ఫలితంగా తాను లండన్ కొక సందేశాన్ని పంపవచ్చుననీ థాకిన్‌నూ చెప్పెను.

'బర్మా బ్రిటిష్ కామన్వెల్తులో ఉంటుందా' అని అడగ్గా ఎంతమాత్రమూ ఉండదని అతడన్నాడు. కరెన్‌లు లొంగిపోతామని చేసిన ప్రకటన తనకూ ఆశ్చర్యం కలిగించినదనీ, అయితే కరెన్ నాయకులు తమ అతివాదులకు నచ్చచెప్పలేక పోవటం వల్ల లొంగుబాటు జరిగి ఉండకపోవచ్చుననీ అతడు అన్నాడు. ఎట్టచివరకు తాను తప్పక బర్మాను ఏకంచేయగలనన్న విశ్వాసాన్ని అతడు ప్రకటించెను.

ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: బర్మా ప్రధాని థాకిన్‌నూ రెండురోజులపాటు భారత రాజధానిలో ప్రధాని నెహ్రూ ప్రభృతులతో సంప్రదింపులు జరిపి నేడు కరాచీకి వెళ్లెను. ఆయన తిరిగి శుక్రవారంనాడు ఢిల్లీకి రాగలడని తెలుస్తున్నది.

ఉభయ ప్రధానులమధ్య జరిగిన చర్చలను గురించి అధికారరీత్యా ఏమీ తెలియటంలేదు కాని, థాకిన్‌నూ తన దేశపరిస్థితులను వివరించి, తమ ప్రభుత్వం శాంతి భద్రతలను నెలకొల్పగలనన్న విశ్వాసాన్ని ప్రకటించెనని తెలుస్తున్నది. బర్మా ప్రభుత్వానికీ, కరెన్‌లకూ మధ్యవర్తిత్వం చేస్తామని కామన్వెల్తు దేశాలు ఢిల్లీసమావేశంలో చేసిన సూచనను బర్మాప్రభుత్వం ఎందుకుతోసిపేసినదీ కూడా ఆయన వివరించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతపుగడ్డువేళను గడవటానికిగాను తాము లోగడ ఉన్న ఆర్థిక, వస్తు సహాయాలు ఇప్పించవలసినదిగా ఆయన పండితనెహ్రూను కోరినట్లు తెలుస్తున్నది. సంప్రదింపులసమయంలో ఇండియా ఆర్థికమంత్రి డా॥ మత్తయ్ అక్కడే వుండటం ఈ ఊహను బలపరుస్తున్నదని చెప్పబడుతున్నది.

థాకిన్‌నూకు భారత ప్రభుత్వం ఏవిధంగా సమాధానమిచ్చినదీ తెలియలేదు కాని ఇండియా బర్మాకు చేయగల సహాయం, తన సొంతపరిస్థితులమీదనే ఆధారపడి ఉంటుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

అతివాద కమ్యూనిస్టులతో కరెన్ల అభిప్రాయభేదం?

రంగూన్, ఏప్రిల్ 13: తారావడిని ఆక్రమించుకున్న తిరుగుబాటు దార్లు అక్కడి జెయిల్‌లో ఉన్న రాజకీయ ఖైదీలనందరినీ విడిచిపెట్టిరి. కాని రెడ్ ఫ్లాగ్ కమ్యూనిస్టుల నాయకుడు థాకిన్ సోను మటుకు విడుదల చేయలేదని తెలుస్తున్నది.

బ్రిటన్‌లో బర్మాయబారిగా ఉన్న ఉఓన్ నేడు పాక్ వ్యవహారాల మంత్రి సావ్ ఖమ్‌కియోతో కలసి లండన్‌కు బయలుదేరెను. బ్రిటన్ బర్మాకు చేయగల ఆర్థికసహాయాన్ని గురించి వీరు బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదిస్తారనీ, లండన్‌లో కామన్వెల్తు ప్రధానులసభ జరుగుతున్నప్పుడు అక్కడే ఉంటారనీ తెలుస్తున్నది.

ఉత్తర విశాఖజిల్లాలో తినరాని బియ్యం సరఫరా

జిల్లా కాంగ్రెస్ సమావేశ తీర్మానాలు

చికాకోల్, ఏప్రిల్ 12: ఉత్తర విశాఖ జిల్లాలోని డిపోలలో ఇచ్చుచున్న దుర్గంధ భూయిష్టమైన బియ్యమునుగురించి రాష్ట్రపతి డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు చేసిన ప్రకటనకు చెన్నరాష్ట్రప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి ఇచ్చిన జవాబుయెడల ఆశ్చర్యము వెలిపుచ్చుచు, ఇప్పటికి అట్టి బియ్యమే ఇవ్వబడు చున్నందున, వాటి నమూనాను ప్రభుత్వమునకు తిరిగి పంపుటకు నిశ్చయించుచు ఉ. వి. జిల్లా కాంగ్రెస్ సంఘమువారు నిన్న తిలారులో సమావేశమై తీర్మానించిరి. సమావేశమునకు శ్రీ గౌతు లచ్చన్న గారు అధ్యక్షత వహించిరి.

ఇంకను ఈ దిగువ తీర్మానములు చేయబడెను: రాష్ట్ర కాంగ్రెసువారి 8-వ నంబరు సర్క్యులరుప్రకారం అడ్‌హాక్ కమిటీ సభ్యులపేర్లు సూచించుటకు కన్నేపల్లి మార్కండేయశర్మ, కిల్లి అప్పలనాయుడు, శ్రీనివాసరెడ్డి, ఉరుకూపు లక్ష్మణదాసు, కొర్ల హరికృష్ణచౌదరి, దుక్క రాజన్న రెడ్డి, బి. యం. రెడ్డి, కప్పగంతుల సుబ్బారావు త్రిపురాన హరిహరరావుగార్లు మరియిద్దరితో ఒక ఉపసంఘమును నియమించనైనది.

జిల్లా రాజకీయ మహాసభలను జరుపుటకు తేదీలు, స్థలమును నిర్ణయించుటకు లక్ష్మణదాసు, శ్రీనివాసరెడ్డి, అప్పలనాయుడు, చల్లా నర్సింహం, కప్పగంతుల సుబ్బారావుగార్లతో ఉపసంఘమును ఏర్పాటు చేయనైనది.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన వ్యవసాయాభివృద్ధి గ్రాంటు వినియోగపడకుండా పోవుటను నిరసించుచును, ఈ వీడాది బడ్జెటులో విశాఖ జిల్లాకు ప్రత్యేకముగ గ్రాంటును అలాటు చేయవలెనని ప్రభుత్వమును కోరుచును, తూర్పు కోస్తా కాంగ్రెసుల మహాసభను బారువలో ఉత్తర విశాఖజిల్లా యాజమాన్యమున వామపక్షుల యూనియన్ వారు జరుపుకొనుటకు అంగీకరించుచును, అందుకు అవసరమగు ఏర్పాటులు పనులు చేయుటకును రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారు ఉత్తర విశాఖలో సంచారము చేసినందులకు వారిని అభినందించుచూ, ప్రతి నెల 30 తేదీన జిల్లాలో నిర్ణీత ప్రాంతములందు హరిజన దినోత్సవము జరపాలని కోరుచుకూడ తీర్మానించిరి.

ఇరాక్ సిరియా సైనిక ఒడంబడిక

డమాస్కస్, ఏప్రిల్ 13: ఇరాక్ ప్రభుత్వంతో సైనిక ఒడంబడిక కుదుర్చుకొనుటకుగాను తొలిసంప్రదింపులు ప్రారంభించే నిమిత్తం, సిరియన్ ప్రతినిధివర్గం నేడు బాగ్దాద్‌కు బయలుదేరివెళ్లినది.

మిగతా అరబ్ రాజ్యాలతో గూడా, యిలాంటి సైనిక ఒడంబడికలను కుదుర్చుకొనుటకు సిరియా సంసిద్ధముగా నున్నదని అధికారవర్గాలవారు చెబుతున్నారు.

బాగ్దాద్ వెళ్లిన సిరియా ప్రతినిధివర్గంలో యిద్దరు విదేశాంగ శాఖోద్యోగులు, ఒక ఉన్నత మిలిటరీ ఉద్యోగి వున్నారు.

ఇరాక్ మిలిటరీ ప్రతినిధివర్గం నిన్న డమాస్కస్‌కు వచ్చి కర్నల్ హుస్ని ఎల్ జెయింను కలుసుకొన్నది. ఈ ప్రతినిధి వర్గం రాకకు, సిరియా ప్రతినిధి వర్గం బాగ్దాద్ ప్రయాణమునకు సంబంధం ఉన్నదట.

కామన్వెల్తు సమావేశం

వచ్చే గురువారం మధ్యాహ్నం అట్లీ అధికార నివాసంలో అధినివేశ ప్రధానుల సభ ప్రారంభం

లండన్, ఏప్రిల్ 13: కామన్వెల్తు సమావేశములో పాల్గొనుటకు లండన్ వస్తున్న ఎనిమిది అధినివేశ రాజ్యాల ప్రధానమంత్రులు, వచ్చే గురువారం నాడు, జార్జిరాజుతో విందారగింపెదరు.

కామన్వెల్తు సమావేశం వచ్చే గురువారం మధ్యాహ్నం నంబర్ 10 డౌనింగ్ వీధిలో ప్రారంభమై సుమారు వారం రోజులపాటు జరుగుతుంది. బ్రిటిష ప్రధాని అట్లీ సమావేశమునకు అధ్యక్షత వహిస్తారు. సమావేశ కార్యక్రమం నిర్విరామంగా ఉండుటచేత, యితరత్రా సభలలోనూ విందులలోనూ పాల్గొనుటకు వ్యవధి చిక్కదు.

ఒక్క కెనడా ప్రధాని సెయింట్ లారెంట్ తప్ప మిగతా అధినివేశ ప్రధానులంతా సమావేశంలో పాల్గొంటారు. కెనడా ప్రధాని బహుశః సమావేశం ఆఖరిఘట్టానికి అందుకోవచ్చు.

ఏప్రెల్ 25 వ తేదీ సోమవారం సాయంకాలము బ్రిటిష ప్రభుత్వ ప్రతినిధులపక్షంవారు నెం. 10 డౌనింగ్ వీధిలో అధినివేశ ప్రధానమంత్రులకు విందు చేస్తారు. ఈ విందులో హైకమీషనర్లు, వివిధ అధినివేశ ప్రతినిధి వర్గాలవారు పాల్గొనెదరు.

మరుసటిరోజు సాయంకాలము, బ్రిటిష్ కామన్సుసభ స్పీకర్ తన అధికార నివాసభవనంలో విందు చేస్తారు. అదే సాయంకాలం, అధినివేశ ప్రధానమంత్రులకు బ్రిటిష ప్రధాని విందు యిస్తాడు. ఆ సమయంలోనే అట్లీ సతి, ఆస్ట్రేలియా, పాకిస్థాన్ ప్రధానుల సతీమణులకు విందొసగును.

రిపబ్లికన్లతో జరుపవలసిన సంప్రతింపులపై రయన్ ప్రకటన

బటేవియాకు డచ్‌ప్రతినిధివర్గ నాయకుని రాక

బటేవియా, ఏప్రిల్ 12: ఇండొనీషియా సంధి సంప్రదింపులు రేపటి గురువారంనుంచి ప్రారంభం కాగలవని, ఐక్యరాజ్య సమితి తాలూకు ఇండొనీషియా సామరస్యసంఘం ఈరోజు ఒక ప్రకటన చేశారు. అమెరికా ప్రతినిధి మెర్లీ కోక్రాన్ ప్రాథమిక చర్చలకు అధ్యక్షత వహిస్తారు. డచ్‌వారి పోలీసు చర్యల అనంతరం ఇట్టి సంప్రదింపులు జరగటానికి ఇదే ప్రారంభం.

డచ్ ప్రతినిధివర్గనాయకుడు హెచ్. వాన్ రోయిన్ ఇలా తెలుపుతున్నారు. "ఈ సంప్రదింపులలో మూడు ప్రధాన విషయాలున్నయ్: (1) జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వం పునస్థాపింపబడటం. (2) యుద్ధవిరమణ (3) హేగ్ రౌండ్ టేబుల్ సంప్రదింపులు. ఈ మూడూ పరస్పరం ఒకదానిమీద ఒకటి ఆధారపడి వున్నయ్. ఈ మూడు అంశాలనూ ఒకే దఫా చర్చకు ఎత్తుకోవాలని పెద ప్రభుత్వం పట్టుబడుతుంది."

రిపబ్లికన్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ మహమ్మద్ రూమ్, ఐక్యరాజ్య సమితి ఆహ్వానాన్ని అంగీకరించిన సందర్భంలో, రిపబ్లికన్ ప్రభుత్వ పునస్థాపన సంప్రదింపుల కార్యక్రమం ప్రణాళికలో ప్రప్రథమాంశంగా చర్చింపబడాలని సూచించాడు.

ఐక్యరాజ్యసమితి నిర్ణయంలో డా॥ మహమ్మద్ రూమ్, బంకాద్వీపంనుంచి యీవేళ బటేవియా వచ్చారు. డిశంబర్ 19 తేదీన డచ్ ప్రభుత్వం జోగ్జకార్తాను ముట్టడించినప్పుడు ఈయన్ను ఆ ద్వీపానికిపంపి అక్కడ నిర్బంధంలో వుంచింది.

ఈరోజు ఈయనవెంట, మాజీ రిపబ్లికన్ విద్యాశాఖామంత్రి అలీ శాస్త్రోఅమిజో కూడా వున్నారు. ఆయన్ను కూడా డచ్ ప్రభుత్వం ఇన్నాళ్ళూ అక్కడే నిర్బంధంలో వుంచింది. సంప్రదింపులు, బటేవియాలో, ఐక్యరాజ్యసమితి సామరస్య సంఘం మకాం చేసివున్న హోటల్‌లో జరుగుతాయి.

ఇండియా తీవ్రాక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: సుమత్రా దీవిలో గత డిసెంబరు 30 వ తేదీన డాంనీ అనేచోట వచ్చి పారమాచ్ సైనికులు 3 గురు భారతీయుల గృహములను కొల్లగొట్టి వారిని జంపిరని భారతప్రభుత్వము బటేవియాలోని తమ కౌన్సల్ జనరల్ ద్వారా తెలిసికొని, ఆ విషయమై వచ్చి ప్రభుత్వమునకు తీవ్రమైన ఆక్షేపణను తెలియజేసెను.

ఇండొనీషా ఆక్షేపణ బటేవియాలోని వచ్చి విదేశాంగ శాఖ మరప్రాన్య కార్యాలయమునకు అందజేయబడెను జరిగిన సంఘటనపై దర్యాప్తుచేసి, అసలుసంగతి తెలుపవలెనని భారత విదేశాంగ శాఖ తరఫున ఢిల్లీలోని వచ్చి రాయబారిని కోరెను.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 14:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్స్ కోస్తాగిడంగులు) మెషీన్ (సేల్సుటాక్సుతో సహా) బజారు(కొత్తది) రు. 170-8-0

వేరుసెనగనూనె ఎక్స్ పెల్లర్ (గ్యారంటీ) (సేల్సుటాక్సుతో సహా) రు. 340-0-0

ఆముదం బజారుడెలివరీ ఎక్స్ పెల్లర్ ఇంగ్లీషు కాండీ 500 పౌనులు గలది రు. 345-0-0

కొంకాయనూనె (39 పౌను గల డబ్బా) ఒకటికి రు. 32-12-9 33-4-9

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు భొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 73-9-0 పెట్లా బంగారు తులం 112-10-0 మూసబంగారు 110-8-0 సీమవెండి తులం 100-కి (రెడీ) 175-0-0 వెండి తులం 1-కి 1-12-6.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఏప్రిల్ 13: మే 32.80/32.82 జూలై 31.96/31.93 అక్టోబర్ 28.89/28.91 డిశంబరు 28.66/28.65 మార్చి 28.50/28.50 మే 28.28/బిడ్ 28.29 అస్కెడ్ జూలై 27.39/27.40.

మిక్లింగ్ హాజరు	34.03
మే (గరిష్ఠధర)	32.85
(కనిష్ఠధర)	32.66

రైల్వే గుమాస్తాల కోర్కెలు

విజయవాడ మహాసభలో ప్రసంగాలు

విజయవాడ, ఏప్రిల్ 11: శ్రీ వెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన ఇచ్చట నిన్నా మొన్నా రైల్వే గుమాస్తాల సమావేశము జరిగెను. పలుప్రాంతముల నుండి చాలమంది ప్రతినిధులు వచ్చిరి. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అనివార్య కారణములవల్ల హాజరు కాజాలకపోయినందున శ్రీ వెన్నేటి చలపతిరావుగారు పతాకప్రతిష్ఠ జరిపి, ప్రారంభోపన్యాసము చేసిరి. మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి భక్తవత్సలం, భారత ప్రభుత్వ రైల్వేశాఖ మంత్రి కే. సంతానం, అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకటరావుగార్ల సందేశములు చదివిరి. ఆహ్వానసంఘాధ్యక్షుడు ఎస్. ఎ. మహాలింగ అయ్యర్ ప్రతినిధులకు స్వాగతము చెప్పుట, కార్యదర్శి ఎస్. సత్యనారాయణగారు నివేదిక సమర్పించుట అయిన తర్వాత, చలపతిరావుగారు సభను ప్రారంభించుచు, గుమాస్తాల కోర్కెలు న్యాయమైనవని వీరికోర్కెలు తీర్చునని తమ విశ్వాసమును వెలిబుచ్చిరి.

విశ్వనాథంగారు అధ్యక్షోపన్యాసంలో ఈ గుమాస్తాలు ప్రభుత్వమునకు, దేశమునకు విశ్వాసులుగా ఉండుట సంతోషింపదగినదని, వీరి కోర్కెలను ప్రభుత్వము సానుభూతితో పరిశీలించవలెనని అభినందించిరి.

[illegible]

స్వ. వి.

నిజాం ప్రభుత్వ ఆర్థిక, సప్లయి శాఖల సభ్యులుగా కొత్తవారి నియామకం

అజంతా, ఎల్లోరాల సంరక్షణకు నిపుణుల సంఘాన్ని నియమించే సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 12: హైదరాబాదు ప్రభుత్వ ఆర్థిక, సప్లయిశాఖల సభ్యులుగ సి.వి.ఎస్. రావు; ఎ. హెచ్. కృష్ణరావుగార్లు నియమితులైనారు. వీరిద్దరూ నేడు ఇచ్చటికి వచ్చారు. రేపు (13-వ తేదీన) పదవులు స్వీకరిస్తారని తెలిసింది.

సి.వి.ఎస్. రావుగారు భారత ప్రభుత్వ ఆర్థిక శాఖకు చెందినవారు. కృష్ణరావుగారు లోగడ మైసూరులో సివిల్ సప్లయిల కమీషనరు పనిచేసి రిటైరైనారు.

ఇన్నాళ్ళు హైదరాబాదు ప్రభుత్వ ఆర్థికశాఖ డి. ఆర్. ప్రధాన్ గారి చేతుల్లో ఉంది. సివిల్ సప్లయిశాఖ ప్రధాన పారిపాలకుడు బాక్లేగారి అధీనంలో వుంది.

హైదరాబాదు ప్రభుత్వ న్యాయసలహాదారుగా సర్ జార్జి స్పెన్స్ నియమితులైనారు. వీరు ఈ నెల 20-వ తేదీ ఆ ప్రాంతాల ఆ పదవిని స్వీకరిస్తారని తెలిసింది. ఇంతవరకూ ఈ పదవిలో వున్న [illegible] ఈ పదవిని విసర్జించి, భారత ప్రభుత్వంలో [illegible] ఉద్యోగము తిరిగి స్వీకరిస్తారు.

అజంతా, ఎల్లోరా గుహలలోని శిల్ప సంపదను, చిత్రలేఖనాలను సంరక్షించే టందుకు ఏమిచేయాలో సూచించుటకు ప్రభుత్వం త్వరలో ఒక నిపుణుల సంఘమును నియమించనున్నట్లు తెలిసింది.

అత్రాఫ్ బల్దా జిల్లాలో కమ్యూనిస్టుల నణిచేందుకు అదనపు బలగాలు

హైదరాబాద్, ఏప్రిల్ 12: అత్రాఫ్ బల్దా జిల్లాలో అంతకంతకు అధికమవుతున్న కమ్యూనిస్టుల దౌర్జన్య కృత్యాలను అణచివేసేందుకు హైదరాబాద్ ప్రభుత్వం అదనపు పోలీసు, సైనికబలగాలను పంపినట్లు సమాచారం.

[illegible]

యు. ప్రె.

అవహార ఒప్పందానికి ఉద్వాసనా?

టిత్వాల్ సమీపంలో పాకిస్తాన్ సేనల చలనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: కాశ్మీర్ విషయంలో భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు చేసుకొన్న 'అవహార ఒప్పందా'నికి భిన్నంగా, ఆ ఒప్పందప్రకారం ఏర్పడిన సరిహద్దులో, టిత్వాల్ సమీపాన, పాకిస్తాన్ సేనలు సంచరిస్తున్నట్లు అసోసియేటెడ్ ప్రెస్ వార్త.

రామ్ఘర్ వద్ద పాకిస్తాన్ సాయుధమూకల దాడి

జమ్మూ, ఏప్రిల్ 12: పాకిస్తాన్ ప్రాంతంనుంచి సాయుధ దాడి మూకలు సరిహద్దు దాటివచ్చి, శనివారం నాడు రామ్ఘర్ అనే గ్రామంమీద దాడిచేశారు. ఈ గ్రామం సాంబాకు 10 మైళ్ళలో వుంది. ఈ ముక్కుడి మూకలు ఒక గ్రామస్థుని ఇంట్లో ప్రవేశించి అతన్ని కాల్చి వేశారు. తిరిగి సరిహద్దుదాటి పారిపోయారు. 300 కోళ్లను కొన్ని పనకాల పాక వేసి వెళ్ళిపోయారు.

జమ్మూ ప్రాంతీయ సేనాని మేజర్ జనరల్ యస్. ఎ. యస్. గాంధీ నిన్న ఆ గ్రామంవద్ద [illegible] చేశారు. సర్వ రక్షణ సహాయము లభింపచేస్తామని గ్రామస్థులకు హామీయిచ్చారు. సైన్యం ఆ స్థితిగతులను పరిశీలించి రక్షణ నిస్తుందని చెబుతూ, గ్రామస్థులుకూడా సరిహద్దు రక్షణకు చిన్న చిన్న దళాలుగా సంఘటితపడి జాగరూకతతో వుండాలని హెచ్చరించారు.

జమ్మూ కాశ్మీర్ సైన్యంలో కాశ్మీర్ రాష్ట్రీయవాసులను చేర్చుకోటానికి నిర్ణయం జరిగింది. ఇట్టినిర్ణయం జరగటానికి ఇదే ప్రారంభం.

ఈ నిర్ణయాన్ని అమలు జరపటానికి గాను జమ్మూ - కాశ్మీర్ 6వ సేనాదళాన్ని పునరుద్ధరించటానికి ఉత్తర్వులు జారిచేయబడ్డాయి. ఈ దళంలో మొత్తం అందరూ కాశ్మీర్ రాష్ట్రీవాసులే వుంటారు.

భారతదేశం అమెరికా ఆర్థిక సహాయాన్ని కోరాలి

సెనేటర్ హుబర్ట్ హంఫ్రె అభిప్రాయం

వాషింగ్టన్, ఏప్రిల్ 12: "భారతదేశం ధనసహాయంకోసం, సరాసరి అమెరికా ప్రభుత్వాన్ని అర్థించాలి" అని డెమాక్రాటిక్ ప్రతినిధి సెనేటర్ హుబర్ట్ హంఫ్రే పిటీఐ విలేఖరితో అన్నారు.

"ధనసహాయం పొందటానికి భారతదేశానికి చాలా అవకాశం వుంది. విజ్ఞప్తి చేసుకుంటే మా ప్రభుత్వం చాలా సాదరంతో ఆలోచిస్తుందని నానమ్మకం" అన్నారు.

కడచినవారంలో, భారతదేశానికి సహాయం జరగాలంటూ ఈయన సెనేట్లో చాలా తీవ్రంగా ప్రసంగించారు. భారతదేశపు అవసరాలుతీర్చే స్థాయి కలిగించటం అమెరికాకు చాలా ప్రయోజనకరమని ఈయన వాదించారు.

"సర్వవిధాలా భారతదేశం స్వతంత్రజాతుల కుటుంబానికి చెందివుంది. భారతదేశపు అవసరాలలో కమ్యూనిజం [illegible]. ఈ ప్రపంచంలో ప్రతిజాతీ స్వతంత్రంగానూ, అభివృద్ధిలోనూ వుంటేగాని ఐక్యతా స్వాతంత్ర్యాభివృద్ధులు పెంపొందవు" అని ప్రసంగించారు.

"భారతదేశానికి ఎగుమతి దిగుమతి బ్యాంకుద్వారా గానీ సహాయం చెయ్యవచ్చు. లేదా ఆర్థిక సహకార పరిపాలనా కార్యక్రమంలో భారతదేశానికి సహాయం చేయవచ్చు."

"వారికున్న అవసరాలకు భిన్నంగా యూరపుదేశాల మార్షల్ సహాయాన్ని, వచ్చే సంవత్సరం పరిమితం చెయ్యటం [illegible]" అన్నారు.

[illegible]

పశ్చిమ బెంగాల్లో రైల్వే ఇంజనుకర్మాగారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: పశ్చిమ బెంగాల్లోని చిత్తరంజన్ వద్ద ప్రభుత్వ రైల్వే ఇంజను కర్మాగారం 1950 సం॥ నుండి పనిచేయుట ప్రారంభించునని, తెలియుచున్నది.

ఈ కర్మాగారములో యంత్ర సామగ్రిని చాలవరకు సమకూర్చినానని భారత రైల్వేశాఖ నేడు ప్రకటించెను.

బెంగాల్ నాగపూరు రైల్వే జనరల్ మేనేజరు పి. సి. ముఖర్జీ ఈ కర్మాగారమునకు జనరల్ మేనేజరుగా, వచ్చే నెలలో పదవిస్వీకరించునని తెలియుచున్నది.

ప్రధాన న్యాయమూర్తికి స్మృతి తప్పుట

[illegible], ఏప్రిల్ 12: [illegible] హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్. ఆర్. దాసు సాయంకాలం [illegible] అకస్మాత్తుగా తెలివితప్పి పడిపోయారు. అంబులెన్సు వచ్చి ఆయనను ఆస్పత్రికి తీసుకొనిపోయారు. [illegible] తెలివి వచ్చినది.

భారతదేశానికి ఇటలీబియ్యం

బొంబాయి, ఏప్రిల్ 11: భారతదేశానికి అత్యావశ్యకంగా ఇటాలియన్ బియ్యము [illegible]

సంగమేశ్వర దేవాలయంలో హరిజనప్రవేశం

[illegible]

ముక్కునిమ్మే చట్టం కింద శిక్ష

[illegible]

పటమట వాగునుండి తిరువూరు చెరువులకు నీటి సరఫరా

హైదరాబాద్, మద్రాసుప్రభుత్వోద్యోగులచర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 12: హైదరాబాద్ సంస్థాన సరిహద్దులలో ప్రవహిస్తున్న 'పటమటవాగు' అను ప్రవాహాన్నుంచి తిరువూరు చెరువులకు నీటి సరఫరా చేసే విషయాన్ని గురించి కృష్ణాజిల్లా కలెక్టరు సి. శ్రీనివాసాచారి, ఇంజనీరు జి. ఆర్. నారాయణస్వామి అయ్యర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జి. ఎ. నరసింహారావుగార్లు వరంగల్లు జిల్లా కలెక్టరు పరిపాలనాధికారి [illegible] సూపరింటెండింగ్ ఇంజనీరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగార్లతో ఈనెల 8, 9 లలో చర్చలు జరిపిరి. [illegible] వచ్చినారని తెలియుచున్నది.

200 సంవత్సరాలకిందట [illegible] పటమటవాగుకు అడ్డంగా ఆ ప్రదేశమంతా [illegible] ఒక డాము నిర్మించబడింది. తిరువూరు చుట్టూవున్న చెరువులకు [illegible] నుండి కాలువ త్రవ్వబడింది.

60 సంవత్సరాలక్రితం యీ కాలువ పనిచేయకుండా పోయింది. [illegible]

[illegible] హైదరాబాద్ ప్రభుత్వం [illegible] చేయుటతో యీ కాలువ పూర్తిగా కట్టుబడిపోయింది. తిరువూరు రైతులు, [illegible] ఒక చిన్నడాము నిర్మించిరి. అప్పుడు హైదరాబాద్ ప్రభుత్వం మదరాసు ప్రభుత్వానికి అక్షేపణ తెలియజేసింది. అది యిప్పుడు పరిష్కరింపబడింది.

హైదరాబాద్ అధికార్లు [illegible] అంగీకరించి, ఆ ప్రకారం, [illegible] నిర్మించి, [illegible] రైతులకు [illegible] నీటిని సప్లయి చేయుటకు ఆమోదించినారని తెలియుచున్నది. [illegible] అంగీకరించబడింది. [illegible] ఏప్రిల్ 15 నుండి [illegible] ప్రారంభించుచున్నదని తెలుస్తోంది. [illegible] 1950 యొక్క [illegible] భావింపబడుతోంది.

"లోక శాంతికి తొలి చర్య"

సెనెట్ ఆమోదార్థం అట్లాంటిక్ ఒడంబడిక సమర్పణ: ప్రెసిడెంట్ ట్రూమన్ సందేశం

వాషింగ్టన్, ఏప్రిల్ 12: ఉత్తరఅట్లాంటిక్ ఒడంబడికను అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు సెనెట్‌సభ ఆమోదం నిమిత్తం పంపినారు.

సెనెట్ సభకు ట్రూమన్ అధ్యక్షుడు ఒడంబడికతోపాటు ఒక ప్రత్యేక సందేశమును కూడా పంపిరి. నిరంకుశ, దురాక్రమణ చర్యలవలన స్వాతంత్ర్యమును కోల్పోయిన కొన్ని దేశము లనుభవించిన దుర్గతిని తాము అనుభవింపమని ఉత్తర అట్లాంటిక్ రాజ్యములు తీర్మానించుకొనినవని ఆయన ఈ సందేశమున తెలిపెను.

ఏప్రిల్ 4వ తేదిన ఉత్తర అట్లాంటిక్ రాజ్యముల ప్రధాన మంత్రులు 12 మంది సంతకంచేసిన ఒడంబడిక శాంతి మార్గాన మొదటి అడుగు మాత్రమేనని కూడా ట్రూమన్ అన్నాడు. అది ఎంత ప్రధానమైనదైనను ఏ ఒక్క చర్య శాంతిని సాధింపలేదంటూ ట్రూమన్ తన సందేశంలో ఇంకా ఇలా చెప్పారు: "మనం జాగ్రత్తగా, ఓపిగ్గా, పరిస్థితులను, వివిధ సంఘటనలను గమనించుకొంటూ, వాస్తవికదృష్టితో శాంతి సౌధమును పటిష్ఠముగ నిర్మించుకొంటూ ముందడుగు వేయాలి. ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక అలాంటి ముందడుగని నా నమ్మకం. అది సమితి ప్రణాళికకు, అమెరికా రాజ్యాంగానికి లోబడి తయారుచేయబడింది. న్యాయమైన, పటిష్ఠమైన శాంతిని సాధింపవలెనను అమెరికను ప్రజల సంకల్పసిద్ధికి ఒడంబడిక హెచ్చుగా దోహదం చేయగలదను సంపూర్ణవిశ్వాసంతో ఈ ఒడంబడికను ఆమోదించవలసిందిగా సెనెట్ సభవారిని కోరుచున్నాను."

అమెరికా నిస్సహాయతలో ఉండటం అసాధ్యం అని, ప్రపంచంలో అమెరికా ప్రముఖస్థానం వహించినందున, అందుకు సంబంధించిన బాధ్యతలనూ నిర్వహింపవలసి ఉండునని ట్రూమన్ ఈసందేశంలో స్పష్టంగా హెచ్చరించారు. "శాంతి స్వతంత్రంగా సాధింపలేమని గతశతాబ్దపు సంఘటనలు స్పష్టపరచినవి. ప్రపంచం చిన్నదైపోయినది. మనకు తూర్పున, పశ్చిమాన ఉన్న మహాసముద్రాలు మనలను దురాక్రమణనుండి రక్షింపజాలవు" అని ట్రూమన్ సెనెట్‌కు కర్తవ్యాన్ని బోధించారు.

అసాధారణ పరిస్థితులు ఏర్పడినపుడు పారిశ్రామిక శక్తులను సంఘటితపరచుటలో కలసి పనిచేయుటకు వీలుగా అమెరికా, కెనడాలు సంయుక్త ప్రత్యేకకమిటీని నియమించినవి.

పత్రికలపై పన్ను విధించినందుకు అసమ్మతి

భారత, ప్రాచ్యపత్రికా సమ్మేళనంవారి తీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 12: రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికలలోని ప్రకటనలపైనా, అమ్మకాలపైనా పన్నువిధిస్తున్న విధానాన్ని తీవ్రంగా నిరసించుచూ, భారత, ప్రాచ్య పత్రికా సమ్మేళనంవారు ఈ రోజు ఇక్కడ జరిగిన సమావేశంలో ఒక తీర్మానంచేశారు. తీర్మాన ప్రతిపాదకులు కస్తూరి శ్రీనివాసన్, బలపరచినవారు దేవదాస్ గాంధీ.

"పత్రికలమీద పన్ను వేయటం, విజ్ఞానంమీద పన్ను వేయటమేకాని మరొకటి కాదు. పత్రికలు బహుళంగా వెలువడటం ప్రభుత్వానికి చాలా అవసరం. ఇలాంటి పన్నులభారం విధిస్తే ఈ రంగంలో ఎవ్వరూ ప్రవేశించరు. ఈ పన్నులు చిన్నపత్రికలపైన ఒకవిధంగానూ, పెద్ద పత్రికలపైన మరోవిధంగానూ కృత్రిమ ... "అని ఆ తీర్మానంలో వివరించారు.

ఈ సమ్మేళనం ... దేవదాస్‌గాంధీ (హిందూస్థాన్ టైమ్స్) ... (అమృత బజార్), ... (టైమ్స్ ఆఫ్ ఇండియా), ఇత్యాది ప్రముఖులతో కూడిన ఒక రాయబారవర్గం, ఈ సాయంత్రం, బొంబాయి ప్రధానిని, ఆర్థికమంత్రిని కలసుకొని, ... పన్నులు రద్దుచేయవలసిందని విజ్ఞప్తిచేశారు, ... కూడా ఈ విషయం చెప్పుచుండగా ఆలోచించుతామని వాగ్దానంచేశారు.

ఢిల్లీలో థాకిన్ నూ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: కలకత్తానుండి నేడిక్కడికి వచ్చిన బర్మా ప్రధానమంత్రి థాకిన్ నూ పండిట్ నెహ్రూతో సంభాషించిన అనంతరం గవర్నరు జనరల్ శ్రీ రాజగోపాలాచారిని కలుసుకొనిరి. ఈ సాయంత్రం పండిట్ నెహ్రూ నివాసంలో సర్దార్ వల్లభాయి పటేల్, ఆర్థికమంత్రి డాక్టర్ మథాయ్, రవాణాశాఖామంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్, భారత విదేశశాఖ సెక్రటరీ జనరల్ సర్ గిరిజా శంకర్ బాజ్పాయ్‌గార్లతో ఇష్టాగోష్ఠిగ సంభాషణలు జరిపిరి.

నేటిసాయంత్రం జరిగిన సమావేశం కేవలం ఇష్టాగోష్ఠిగా జరిగిందేనని, నిర్ణయాలేమీ జరగలేదని, తిరిగి రేపుకూడా జరుగగలవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. బర్మా ప్రధానమంత్రి, ఆర్థిక సైనిక సహాయాన్ని అర్థించవచ్చునని లోగడ బలువడిన వార్తలు కేవలం నిరాధారములయినవిగానని ఇప్పుడు స్పష్టమైనది. నేటి సమావేశంలో ఆర్థిక, రక్షణశాఖల మంత్రులుకూడా పాల్గొనియున్నందున ఆర్థికసైనిక సహాయం విషయం చర్చింపబడియుండవచ్చునని భావించుటకు వీలున్నది. ఏయే విషయాలు చర్చింపబడినవి అనే సంగతి రహస్యంగా ఉంది.

స్వాగతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: బర్మా ప్రధానమంత్రి థాకిన్‌నూ ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు న్యూఢిల్లీ చేరుకొనెను. విమానాశ్రయమువద్ద భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ విదేశాంగ శాఖ ఉద్యోగులు థాకిన్‌నూకు స్వాగతమిచ్చిరి. తన ఆగమనమునకు కారణాలు ఏమిటో తెల్పవలసినదని పత్రికా విలేఖరులు పట్టుపట్టగా థాకిన్ నూ చిరునవ్వు నవ్వుతూ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా దాటవేశాడు.

బర్మా ప్రధానమంత్రి న్యూఢిల్లీలో పండిట్ నెహ్రూ అతిథిగా బసచేయును.

క్షుద్బాధానివారణకు ప్రభుత్వ ప్రణాళిక

రాష్ట్ర ప్రజకు ప్రధాని తమిళసంవత్సరాది సందేశం

రాజపాళయం, మార్చి 13: తమిళ సంవత్సరాది శుభసందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని పూసపాటి జగన్నాథ కుమారస్వామిరాజాగారు రాష్ట్రప్రజలకు ఈ దినము శుభసందేశం ఇచ్చారు: క్రొత్త సంవత్సరంలో భగవత్కృపవల్ల ఈ రాష్ట్రంలో వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండగలవని, నమ్ముతూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలో ... అన్నివిధాలా కృషిచేయగలదని హామీ ఇస్తున్నాను.

ప్రజలెల్లరూ ప్రభుత్వానికి పూర్తిగా తోడ్పడి పంటలు అధికంగా పండించవలెనని కోరుతున్నాను. ప్రభుత్వ సిబ్బంది అంతా తాము ప్రజాసేవకులమను భావంతో తమ బాధ్యతలను నిర్వర్తించవలెనని కోరుతున్నాను. రాష్ట్రప్రజ ... ప్రభుత్వానికి ... కంగా తోడ్పడి, ... ఫలములు పొందవలెనని ఆకాంక్షిస్తున్నాను. ...

పాట్నాలో పెద్ద గాలిదుమారం

పాట్నా, ఏప్రిల్ 12: ...

మరికొన్ని పరిశ్రమలను జాతీయం చేయడానికి కార్మికపక్ష ఆలోచన

బ్రిటిష్ ప్రభుత్వ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

లండను, ఏప్రిల్ 12: పరిశ్రమలను జాతీయముచేయుట ప్రధానలక్ష్యముగా పెట్టుకున్న బ్రిటిష్ కార్మికపక్షము నేడు ఒక ప్రకటనచేయుచు, ఇన్సూరెన్సు కంపెనీలను, పంచదార పరిశ్రమ, పంచదారను పరిశుభ్రముచేయు పరిశ్రమలను, సిమెంటు పరిశ్రమ, ... లను, దేశమునకు లాభించే ఖనిజములు ... జాతీయము చేయుటకు తాము సంకల్పించినట్లు వెల్లడించెను.

ఈ క్రొత్త 5 సంవత్సరాల కార్యక్రమము ...

కమ్యూనిస్టుల కార్యాచరణ పథకములు

నాగపూర్, ఏప్రిల్ 12: నగరమునందలి ముస్లిం ప్రాంతములలోని ఒక ఇంటిపై పోలీసులు దాడి జరిపి దాదాపు 8 గంటలు శోధన చేయగా భారత కమ్యూనిస్టులకు కార్యాచరణ పథకములకు సంబంధించిన పత్రములు అనేకము దొరికినవి. ఈ సంవత్సరంలో ప్రభుత్వ ... అరెస్టు చేసిరి.

గ్రీసు మంత్రివర్గ రాజీనామా

ఏథెన్సు, ఏప్రిల్ 12: ...

వస్త్ర పరిశ్రమ

కేంద్ర సలహాసంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: టెక్స్‌టైలు సలహా సంఘము నేడు భారత పారిశ్రామిక శాఖ మంత్రి డా॥ శ్యామ ప్రసాద ముఖర్జీ అధ్యక్షత క్రింద సమావేశమై గత సెప్టెంబరు నుండి ఇప్పటి వరకూ టెక్స్‌టైలు కంట్రోలు పరిస్థితిని సింహావలోకనం చేసింది.

ఈ సలహా సంఘములో మిల్లు యజమానులు, వర్తకులు, కార్మికులు, కొనుగోలుదారులు, చేనేత పారిశ్రామికులు, వర్తకుల ప్రతినిధులున్నారు.

మిల్లులలో గుడ్డ, నూలు నిలవ ఉండిపోవుటకు కారణములను విచారించుచు గడచిన 3 నెలలుగా పరిస్థితి చక్కబడుచున్నను, ఇంకా త్వరితంగా గుడ్డనూలు, మిల్లులనుండి బయటపడి ప్రజలకు అందునట్లు చేయుటకు చర్యలను తీసుకోవలెనని సలహా సంఘము నిశ్చయించెను.

గత డిసెంబరులోనూ, అంతకు ముందును మిల్లులలో నిలవఉన్న గుడ్డను ప్రభుత్వము పంచిన విధానమును గూర్చి చర్చించి, ఈ పంపకములో ప్రభుత్వము అవలంబించిన సడలింపు విధానము ముందు ముందు నిలవ ఉండేగుడ్డకు కూడా వర్తింపజేయవలెనని సలహాసంఘము సలహా నిచ్చెను. నిలవ బేళ్ళ లెక్కలు ప్రతి మాసాంతమున అందిన పిదపనే ప్రభుత్వము పంపకం చేయుచున్నది. కాని ముందుగానే పంపకముచేయుట ద్వారా, ఈ విధానమును బాగుపరచవలెనని సంఘంవారు సలహానిచ్చిరి.

వచ్చే ప్రత్తిపంట విషయమై నిరుత్సాహం చెంది, టెక్స్‌టైలు అభివృద్ధిని ఆలస్యం చేయవలసిన అవసరంలేదని, అయితే క్రొత్తయంత్రములను, మరకదుర్భను వీలైనంతవరకూ ఇప్పుడున్న మిల్లులకే ఇచ్చుట మంచిదనీ, క్రొత్తవాటిని స్థాపింపజేయుట మంచిదికాదనీ సలహా సంఘం అభిప్రాయపడినది.

వెనుకబడిఉన్న మిల్లులు కోరే అధిక ధరల విషయమై చర్చించుచు, చిల్లర ధరకూ మిల్లువద్ద ధరకూ మధ్య నూటికి 20 వంతుల తేడాను ఇవ్వవచ్చుననీ, దీనివల్ల ప్రజలకు గుడ్డధర ఎక్కువ కాకుండా వెనుకబడిఉన్న మిల్లులకు అధిక సహాయం లభించినట్లగుననీ, సలహా సంఘం సిఫార్సు చేసెను.

టెక్స్‌టైలు కమీషనర్లు కోరిన సమయానికి, కోరిన రూపంలో లెక్కలను ఇతర సమాచారమును పంపించవలసిందని సలహా సంఘముచేసిన సిఫార్సులను ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించ గలదనీ, డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీ మిల్లుయజమానులకు చెప్పెను.

మిల్లు స్టోర్లను, ఉప పరిశ్రమలను అభివృద్ధి చేయు విషయమును పరిశీలించుటకు సలహా సంఘము ఒక ఉప సంఘమును నియమించెను.

డా॥ కోకా నరసింహ రావు నిరసనవ్రతం

బందరు పురపాలకసంఘ చర్యకు నిరసన

మచిలీపట్నం, ఏప్రిల్ 12: జిల్లా మునిసిపల్ చట్టంలోని 260 సెక్షనుకిందపబ్లిక్‌మార్కెట్‌గా, బండ్లసత్రాలుగానిర్వచించబడని ప్రదేశాలపై పన్ను విధించే అధికారం మునిసిపాలిటీకి లేదని చెప్పబడిన ఆ చట్టం 270 వ సెక్షనుకు విరుద్ధంగా మచిలీపట్నం మునిసిపాలిటీవారు ఒక తీర్మానాన్ని చేసినందుకుగాను నిరసనగా పురపాలకసంఘసభ్యుడు డా॥ కోకా నరసింహారావుగారు నిన్నటినుండి ఆమరణ నిరసనవ్రతం ప్రారంభించారు.

కళాకేంద్రం

చెన్నపట్నం, ఏప్రిల్ 12: కళాకేంద్రం యాజమాన్యాన నిన్నసాయంకాలం ఎగ్మూరు మ్యూజియం థియేటరులో రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతను నుడివాడ జ్యోతి నాట్యమండలివారు 'పరితాపం' అను నాటకాన్ని ప్రదర్శించిరి. నటీనటులు చక్కగా నటించి ప్రేక్షకుల మన్ననల నందిరి. 14 వ తేదీన నెల్లూరు నేషనల్ ఆర్టు థియేటరువారు 'ఇదా ప్రపంచం' అనే నాటకాన్ని ప్రదర్శిస్తారు. మదరాసు కమీషనరు శ్రీ సి. నరసింహంగారు అధ్యక్షత వహిస్తారు.

15 వ తేదీని స్థానంవారి 'చంద్రగుప్త' హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నారుగారి అధ్యక్షతను ప్రదర్శింపబడును.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ పారిశ్రామిక తగవు

మదరాసు, ఏప్రిల్ 12: తూర్పుగోదావరిజిల్లా, అనపర్తిలోని ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్ కార్మికులకు, యజమానులకు మధ్య కార్మికులను భర్తరఫుచేయుట గురించి ఏర్పడిన తగవు పరిష్కారమ్ము నిమిత్తము పారిశ్రామిక తగవుల చట్టము సెక్షన్ 10 (1)(సి) క్రింద ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు పంపుచు గవర్నరు ఉత్తర్వు చేసిరి.

ఆస్తివిక్రయం రుసుము

మదరాసు నగరంలోను, మునిసిపాలిటీలందును స్థిరాస్తులు విక్రయించినా దానం చేసినా, తనఖాపెట్టినా వాటి విలువలపై నూటికి రూ. 5 చొ॥న 'డ్యూటీ' వసూలు చేయాలని మద్రాసు ప్రభుత్వంవారు మదరాసు జిల్లా మునిసిపాలిటీల చట్టం 78 ఎ. సెక్షను ప్రకారం ఉత్తరువుచేసిరి. ఇది ఏప్రిల్ 1 వ తేది నుండి అమలునకు వచ్చునని మార్చి 28 వ తేదీన ప్రకటించిరి.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపై ప్రధానమంత్రిత్రయ సమావేశం

సాధ్యంగాదని యూనియన్‌ప్రభుత్వ సూచన

డర్బన్, ఏప్రిల్ 12: దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యపై ద. ఆఫ్రికా ప్రధాని డేయనిల్ మలాన్ లండనులో ఇండియా, పాకిస్థాన్ ప్రధానులతో చర్చించవలెనని భారతీయ సంఘంవారు చేసిన సూచనకు సమాధానముగా, డా॥ మలాన్ లండనులో అతి స్వల్ప కాలముమాత్రమే ఉండబోవుచున్నందున ఈ ప్రతిపాదన నెరవేరదని ద. ఆఫ్రికా హోం శాఖ మంత్రి స్వంత కార్యదర్శి నేడు ప్రకటించెను.

"మీరు దక్షిణాఫ్రికనులమని చెప్పుకొనుచు, ఇండియా పాకిస్థానలతో సంబంధములు చెడిపోవుటకు మీ దేశమే బాధ్యమని ఆరోపించుట ఆశ్చర్యకరముగా నున్నది." అని ఆ కార్యదర్శి భారతీయ సంఘమునకు లేఖ వ్రాసెను.

3 దేశాల ప్రధానలు లండనులో కలిసి వివాదపరిష్కారమునకై రౌండు టేబిల్ సమావేశము నేర్పరచుటకు ప్రయత్నములు చేయవలెనని, పరిష్కారమును సాధించుటకు దక్షిణాఫ్రికా ఏ మాత్రం ఇష్టపడినా, దానివలన ఇండియా, పాకిస్థాన్‌లతో సంబంధములు బాగుపడగలవనీ ద. ఆఫ్రికా భారతీయ సంఘము విజ్ఞప్తి చేసినది.

రౌండుటేబిలు సమావేశమునకు మార్గమును సుగమము చేయుటకై 3గురు సభ్యుల ప్రతినిధివర్గమును లండనుకు పంపుటకు అనుమతి ఇవ్వవలసినదని భారతీయసంఘం చేసినవిజ్ఞప్తికి హోంశాఖామంత్రి కార్యదర్శితనలేఖలో సమాధాన మివ్వలేదు. అందుచే భారతీయసంఘం ఈ విషయం జ్ఞాపకం చేయుచు మంత్రికి నేడు మరొక అర్జంటు తంతిని పంపించెను.

మణిలాల్ గాంధీ

కేప్‌టౌను, ఏప్రిల్ 12: గాంధీ మహాత్ముని ప్రథమ అబ్దికములో పాల్గొని ఇండియానుండి నేడిక్కడకు విమానంలో వచ్చిన మహాత్ముని ప్రథమ పుత్రుడు మణిలాల్ గాంధీ తాను ఇండియాలోనున్న కాలములో భారతీయ నాయకులతో ద. ఆ. భారతీయ సమస్యనుగూర్చి చర్చించి వారి సలహాను గైకొంటిననీ, కాని వెంటనే ఏమిజరుగునో చెప్పలేనని, అన్నాడు.

లేక్‌సక్సెస్‌లో దక్షిణాఫ్రికా భారతీయుల ప్రతినిధి

డర్బన్, ఏప్రిల్ 12: ప్రస్తుతం లండనులోనున్న డర్బన్ ప్లీడరు జార్జిసింగ్‌ను ద. ఆఫ్రికా భారతీయ కాంగ్రెసు కేబుల్ వార్త పంపుచు లేక్ సక్సెస్‌లో తమ ప్రతినిధిగా వ్యవహరింపవలసినదని ఆదేశించెను. భారతీయ కాంగ్రెసుకు జార్జిసింగు జాయింటు కోశాధికారి.

(ఈ కాంగ్రెసు అధ్యక్షుడు అగు డా॥ జి. ఎమ్. నాయకర్‌కు ద. ఆ. అధికారులు పాస్‌పోర్టు నివ్వ నిరాకరించిరి.

ఫ్రెంచి ఇండియాలో భారత వైస్ కన్సల్ అధికారులు

మద్రాసు, ఏప్రిల్ 12: కరైకాల్, మాహి, యానాం ఫ్రెంచి స్థావరాలలో భారత యూనియన్ వైస్‌కౌన్సలు అధికారులు నియమింపబడిరని తెలియుచున్నది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the [An]dhra Patrika Press, No. 7, Thambu Chetty St, G. T. Madras.